ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 10-07- 2026 సంపుటి: 17, సంచిక: 97, నిజామాబాద్, పేజీలు : 12, వెల : 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



## అక్రమ భవనాలు, నిర్మాణాలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ, జూలై 9 : దేశవ్యాప్తంగా అక్రమ నిర్మాణాలు, సురక్షితంకాని భవనాలపై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రమాద కరంగా ఉండి, విపత్తులకు దారితీసే భవనాలను కూల్చివేయడం లేదా మూసివేయడంపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికలను సమర్పిం చాలని ఢిల్లీ, గురుగ్రామ్, లఖ్‌నవూ, పాట్నా, తమిళనాడుకు చెందిన ఆయా మున్సిపల్ ఉన్నతాధికారులను ఆదేశించింది. ఢిల్లీలోని సాకేత్‌లో ఇటీవల భవనం కూలిన విషాద ఘటన సహా లఖ్‌నవూ(యూపీ)లోని మాల్వీయా నగర్, అలీగంజ్‌లలో జరిగిన అగ్నిప్రమాదాలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. మే 20న కోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ఎలాంటి చర్యలు చేపట్టారో న్యాయస్థానం ముందుంచాలని స్పష్టం చేసింది.

తరువాయి 2వ పేజీలో...

## హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా
# తీర్చిదిద్దుతాం

### అధికారానికి దూరమయ్యామని బీఆర్ఎస్ విషం కక్కుతోంది

### ‘ప్రీమియర్ ఎనర్జీస్’ సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

### రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సీతారాంపూర్‌లో ఏర్పాటు

హైదరాబాద్, జూలై 9 (ప్రజాకలం) : హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) అంతర్భాగాన్ని పూర్తిస్థాయి కాలుష్య రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సుమారు 2,100 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న కోర్ అర్బన్ ప్రాంతంలో ప్రస్తుతం 1 కోటి 35 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని పర్యావరణహిత, ప్రణాళికాబద్ధమైన నగర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా సీతారాంపూర్‌లో సోలార్ మాడ్యూల్స్ తయారీలో ప్రముఖ సంస్థ ప్రిమియర్ ఎనర్జీస్ ఏర్పాటు చేసిన 5.6 గిగావాట్ల సామర్థ్యంతో కూడిన అత్యాధునిక సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్‌ను పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం సంస్థ అభివృద్ధి చేసిన సోలార్ ఆధారిత స్ట్రీట్ లైట్, గాలి శుద్ధి వ్యవస్థ కలిగిన వినూత్న ‘ఆక్సీట్రీ’తో పాటు సోలార్ మాడ్యూల్స్ తయారీ ప్రక్రియ, ఉత్పత్తులను పరిశీలించారు.

తరువాయి 2వ పేజీలో...





## ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్‌కు 78 సీట్లు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జూలై 9 (ప్రజాకలం) : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పతనమైందని, ఇదే అంశం సీఎం రేవంత్ రెడ్డి చేయించుకున్న సొంత సర్వేలోనూ తేలిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ సుమారు 78 సీట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆ సర్వేలో తేలిందన్నారు. దీంతో పాటు రెండు మీడియా సంస్థలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఇంటెలిజెన్స్ విభాగాలు చేసిన ప్రజాభిప్రాయ సేకరణలోనూ ఇదే అంశం సుస్పష్టంగా వ్యక్తమైందన్నారు. మరోసారి ప్రజలు కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలనుకుంటున్నామని స్పష్టంగా తమ అభిప్రాయం చెప్పిన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. అయితే, తన సొంత సర్వేతో పాటు పలు సర్వేల్లో వ్యక్తమైన ప్రజావ్యతిరేకతను చూసి తట్టుకోలేకనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత వారం రోజులుగా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని అన్నారు. గురువారం హైదరా బాద్ జీహెచ్ఎంసీ నగర నేతలు, ప్రజాప్రతినిధులతో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ నివాసంలో జరిగిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సీఎం తన పరిపాలన వైఫల్యాలను ముఖ్యంగా కప్పిపుచ్చుకునేందుకు అనేక అటెన్షన్ డైవర్షన్ పనులు చేస్తున్నారని, అందులో భాగంగానే కాళేశ్వరం నుంచి మొదలుకొని రైతుబంధు వరకు అన్నింటిపైన అడ్డగోలుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన గ్యారంటీల అమలు, గ్యారంటీలు, డిక్లరేషన్లు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైనందువల్లనే తెలంగాణలోని సబ్బండ వర్గాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలనపై నమ్మకం కోల్పోయారని తెలిపారు. దీంతో పాటు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా స్పష్టంగా ప్రజలు బీఆర్ఎస్ కావాలని కోరుకుంటున్నారని, బీజేపీ లాంటి ఇతర పార్టీలకు ఏమాత్రం అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ జారుడు బండపైన నిలబడిందని, ఇక పుంజుకునే అవకాశమే లేదన్నారు. ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా, కాంగ్రెస్ పార్టీ ప్రజామోదం పొందడం అత్యంత కష్టమేనని కేటీఆర్ స్పష్టం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

# అవినీతి సొమ్మును అమరవీరుల కుటుంబాలకు పంచాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:
జులై 9: (ప్రజా కలం న్యూస్):

బీఆర్ఎస్ ఖాతాలో ఉన్న రూ.1,400 కోట్ల అవినీతి సొమ్ము అమరవీరుల కుటుంబాలకు పంచాలని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హోటల్ సూర్యా ప్యాలెస్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను పార్టీ పెట్టిన తర్వాత బీఆర్ఎస్ పార్టీకి వణుకు పుడుతుందన్నారు. తమ పార్టీతో భయం లేదంటూనే ఈసీకి వెయ్యి కి పైగా కంప్లైంట్స్ ఇవ్వడం జరిగిందన్నారు.



సింగరేణిలో మెడికల్ బోర్డును నిర్వహించాలి

**కంపెనీ పరిరక్షణ కోసం ఉద్యమిస్తాం**

**తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత**

టీఆర్ఎస్ అనే పేరు తనకు రాకుండా ఉండాలని కుట్రలు చేస్తున్నారని తెలిపారు.

నా ప్రజా పోరాటాలను ప్రజల్లోకి వెళ్లకుండా కాంగ్రెస్, బీజేపీలతో చేతులు కలుపుతున్నారని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీకి ఒక నీతి, నియమం అంటూ ఏమీ లేవా అంటూ ప్రశ్నించారు. తల్లి చెల్లె అనే సభ్యత మరిచి బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ఇష్టానుసారం కామెంట్లు చేస్తున్నారని మండి పడ్డారు. సభ్యత మరిచి తిడితే ఊరుకునేందుకు ఇది ఆంధ్రా కాదని కాళ్లు విరగొట్టి చేతుల్లో పెడతాం చేతుల్లో అంటూ హెచ్చరించారు. కాళేశ్వరంఅవినీతిలో అనకొండ అయిన హరీశ్ రావునే బీఆర్ఎస్ ఇంకా ముందు పెడుతుందన్నారు. ఇక ఆ పార్టీ జీవితంలో బాగుపడని స్పష్టమైందన్నారు.

**సింగరేణి రక్షణ కోసం పోరాడుతా...**

సింగరేణి పరిరక్షణ కొరకు తాను శక్తి మేరకు పోరాడుతానని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

ఇవ్వాళ సింగరేణి ఇబ్బందుల్లో ఉండటానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమ న్నారు. సంస్థకు ఇవ్వాల్సిన 54 వేల కోట్లు ఇవ్వకపోవటంతోనే ఈ పరిస్థితి ఏర్పడింద న్నారు. కార్మికులు పనిముట్లు అడిగితే పైసలు లేవంటున్నారని ఇది మహా దారుణమన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్



## జూలై 10న చింతకానిలో
# భారీ రైతు ఆశీర్వాద సభ

### 3 లక్షల మంది రైతులు హాజరవుతారని అంచనా

- సభకు ప్రతి రైతు హాజరై ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పిలుపు
- 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ
- వ్యవసాయ, అనుబంధ రంగాల కోసం 1,67,877 కోట్లు వ్యయం
- రైతు భరోసా, ఆశీర్వాద సభ ఏర్పాట్లపై మీడియా సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం /చింతకాని, జూలై 09:
(ప్రజాకలం న్యూస్)

జూలై 10న ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామం మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. గురువారం చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో డిప్యూటీ సీఎం, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి రైతు భరోసా ఆశీర్వాద సభపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ వానాకాలం పంట సీజన్‌కు సంబంధించి రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా పెట్టుబడి సహాయాన్ని అందించిన నేపథ్యంలో జూలై 10న రైతు ఆశీర్వాద సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు

తరువాయి 2వ పేజీలో...



## రీ-డిజైన్ పేరుతో నిలువు దోపిడీ

### – కాళేశ్వరం కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం

### – ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి,జూలై 09:
(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబం ఒక ఏటీఎంగా ఫ్యామిలీ ప్యాకేజీగా మార్చుకుని లక్షా నాలుగు వేల కోట్ల రూపాయలను వృథా చేసిందని, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి రీ-డిజైన్ పేరుతో రైతులను ఘోరంగా మోసం చేశారని,ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రూ.38 వేల కోట్ల అంచనాతో తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మించి

తరువాయి 2వ పేజీలో...

## సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో
# వరి సాగు చేయొద్దు

### సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలి
### రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్/పెద్దపల్లి,జూలై 09:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం,రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు,జలాశయాల్లో నీటి నిల్వలు,ఖరీఫ్ పంటల ప్రణాళికపై రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జూలై 9 నాటికి రాష్ట్రంలో 15 శాతం వర్షపాతంలోటు నమోదైందన్నారు. 14 జిల్లాల్లో సాధారణ వర్షపాతం,19 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. కృష్ణా బేసిన్‌లో గతేడాదితో పోలిస్తే నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని, ఇప్పటివరకు ఎగువ రాష్ట్రాల నుంచి ఎలాంటి ప్రవాహం రాలేదన్నారు. ప్రస్తుతం శ్రీశైలం,నాగార్జునసాగర్‌లో తాగునీటికి మాత్రమే సరిపడా నీరు అందుబాటులో ఉందన్నారు. గోదావరి బేసిన్‌లోని ఎస్సారెస్పీ, నిజాంసాగర్,సింగూరు,కడెం,ఎల్లంపల్లి ప్రాజెక్టులకు ఇప్పటివరకు వరద రాలేదని,వచ్చే వారం రోజులపాటు భారీ వర్షాల అవకాశాలు లేవని వాతావరణ శాఖ అంచనా వేసిందన్నారు. నిపుణుల అంచనాల ప్రకారం ఈ సీజన్‌లో ఆగస్టులో మాత్రమే సాధారణానికి సమీపంలో వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, జూలైలో 25 శాతం,ఆగస్టులో 9 శాతం, సెప్టెంబరులో 42 శాతం,అక్టోబరులో 55 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాల్లో వచ్చే వరదలపైనే కృష్ణా,గోదావరి ప్రాజెక్టులు నిండే పరిస్థితి ఆధారపడి ఉందని,ఆ అవకాశాలు కూడా పరిమితంగానే ఉన్నాయని తెలిపారు. గోదావరి,కృష్ణా బేసిన్ పరిధిలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున ఈ ఖరీఫ్‌లో సాగునీటి విడుదలకు ప్రణాళికలు లేవని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని మంత్రి ఆదేశించారు. దేవాదుల,సీతారామ ప్రాజెక్టుల పరిధిలో సాధ్యమైన మేరకు నీటిని తరలించి చెరువులు,కుంటలు నింపేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో రైతులు వరి సాగు చేయవద్దని స్పష్టమైన సందేశం ఇవ్వాలని,తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. రైతు వేదికలు,ప్యాక్స్‌ల ద్వారా రైతులకు నీటి లభ్యత,వర్షపాతం అంచనాలపై విస్తృత అవగాహన కల్పించాలని,ప్రతి రైతు

తరువాయి 2వ పేజీలో...

## హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా

# తీర్చిదిద్దుతాం

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశంలోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మహానగరాలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ట్రాఫిక్, కాలుష్యం, అనియంత్రిత పట్టణీకరణ సమస్యలు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే ఉత్పన్నమయ్యాయని అన్నారు. ఆ నగరాల అనుభవాలను హైదరాబాద్ అభివృద్ధికి మార్గదర్శకంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జీడిమెట్ల, బాలానగర్ వంటి పారిశ్రామిక ప్రాంతాల నుంచి వెలువడుతున్న కాలుష్యం, మూసీ నది కాలుష్యం కలిసి నగర ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఓఆర్ఆర్ పరిధిలోని కోర్ అర్బన్ ప్రాంతాన్ని పూర్తిగా కాలుష్యరహిత ప్రాంతంగా మార్చే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. దీనిలో భాగంగా పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపల ఏర్పాటు చేసిన పెరి అర్బన్ మాన్యుఫాక్చరింగ్ జోన్‌కు తరలించేందుకు చట్టపరమైన చర్యలు చేపట్టామని, తరలివెళ్లే పరిశ్రమలకు అవసరమైన భూములను ప్రభుత్వం కేటాయిస్తుందని వెల్లడించారు. కొత్త మాన్యుఫాక్చరింగ్ జోన్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన తొలి సంస్థగా ప్రిమియర్ ఎనర్జీస్ నిలవడం అభినందనీయమని ముఖ్యమంత్రి అన్నారు. కేవలం 12 నెలల్లోనే భారీ యూనిట్‌ను నిర్మించి ఉత్పత్తి ప్రారంభించడం సంస్థ నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. తెలంగాణలో హరిత ఇంధన రంగ అభివృద్ధికి ఈ యూనిట్ కీలక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. 'తెలంగాణ రైజింగ్-2047' విజన్‌తో రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు ప్రాంతీయ అభివృద్ధి మండళ్లుగా విభజించి సమగ్ర అభివృద్ధి ప్రణాళికను అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్ది దేశంలో అగ్రగామి రాష్ట్రంగా నిలపాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. భవిష్యత్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతను సిద్ధం చేయడం అత్యంత కీలకమని పేర్కొంటూ, వైట్ కాలర్ ఉద్యోగాలతో పాటు బ్లూ కాలర్ ఉద్యోగాల్లోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని అన్నారు. యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు, పాలిటెక్నిక్ కళాశాలల బలోపేతం, స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు వంటి చర్యలను ప్రభుత్వం వేగవంతం చేస్తోందని వెల్లడించారు. హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా ఎదగాలంటే మరిన్ని పెట్టుబడులు, ఆధునిక పరిశ్రమలు అవసరమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 2047లో స్వాతంత్ర్య శతాబ్ది వేడుకలను జరుపుకునే సమయానికి తెలంగాణ అభివృద్ధి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలంటే ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాలుష్య నియంత్రణకు సోలార్ శక్తితో పనిచేసే ఆక్సిజన్ పంపింగ్, గాలి శుద్ధి వ్యవస్థలను అభివృద్ధి చేసిన ప్రిమియర్ ఎనర్జీస్ సంస్థను అభినందించిన ముఖ్యమంత్రి, ప్రకృతి పరిరక్షణలో ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యమూ అత్యంత కీలకమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, ప్రిమియర్ ఎనర్జీ చైర్మన్ సురేందర్ పాల్ సింగ్ సలూజా, మేనేజింగ్ డైరెక్టర్ చిరంజీవ్ సింగ్ సలూజా, డైరెక్టర్ సుధీర్ మూల, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రేవతి రోహిణి, ప్రభుత్వ ఉన్నతాధికారులు, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ భవనాలు, నిర్మాణాలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి...

ఈ మేరకు ఆగస్టు 4న జరిగే తదుపరి విచారణకు సంబంధిత అధికారులు స్వయంగా హాజరు కావాలని పేర్కొంది. సాకేత్, మాల్వీయా నగర్, లజపత్ నగర్‌లలో కాలపరిమితితో కూడిన క్షేత్రస్థాయి సర్వే నిర్వహించేందుకు ఐఐటీ ఢిల్లీకి చెందిన ఇద్దరు సీనియర్ ప్రొఫెసర్లు, ఇద్దరు డ్రాఫ్ట్స్‌మెన్‌లతో కూడిన ఓ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ బృందంలో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూడా ఉంటారు. ఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ పరిధిలోకి వచ్చే సరోజినీ నగర్‌లోనూ ఇదే తరహా చర్యలు చేపట్టనున్నారు. ఈ ప్రక్రియలో కమిటీ ఎలాంటి అలసత్వం వహించకూడదని, నిజాయతీతో కూడిన నివేదికను సమర్పించాలని కోర్టు స్పష్టం చేసింది. 'కమిటీ నిజాయతీతో కూడిన నివేదికను సమర్పించే విషయంలో ఎలాంటి అలసత్వం వహించరాదని మేం స్పష్టం చేస్తున్నాం. ఏవైనా సందేహాలు తలెత్తితే, నివేదిక నిజాయతీని నిర్ధారించేందుకు అవసరమైతే న్యాయస్థానం నుంచి ఓ ప్రత్యేక బృందాన్నీ పంపవచ్చు' అని కోర్టు పేర్కొంది. సంబంధిత అధికారులు తదుపరి విచారణ తేదీలోగా తీసుకున్న చర్యల నివేదికలను సమర్పించడంలో, కోర్టు ఆదేశాలను పాటించడంలో విఫలమైనట్లయితే.. వారిపై సుమోటోగా ధిక్కార చర్యలు చేపడతామని కూడా న్యాయస్థానం హెచ్చరించింది. గతంలో ఇచ్చిన ఆదేశాలు, కూల్చివేత ఉత్తర్వులు ఉన్నప్పటికీ.. తదుపరి విచారణ వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తేలితే.. ఆ బాధ్యతను నేరుగా సంబంధిత అథారిటీల ముఖ్య కార్యనిర్వహణాధికారుల మీదే నిర్ధారిస్తామని తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీచేసింది. భవనాలు కూలిపోవడం, అగ్నిప్రమాదాలు జరిగిన తర్వాత అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోని తమ సొంత అధికారులపై చర్యలకు ఉపక్రమించకుండా.. కేవలం బిల్డర్లనే అరెస్ట్ చేయడం ద్వారా అధికారులు పరువు నిలుపుకునే వైఖరిని అవలంబిస్తున్నారన్న అమికస్(కోర్టు నియమించిన న్యాయవాది) వాదనతో న్యాయస్థానం ఏకీభవించింది.

సదరు వైఫల్యాలకు బాధ్యులైన వారి పేర్లను తమ నివేదికలలో పొందుపరచాలని అధికారులను ఆదేశించింది.

## అవినీతి సొమ్మును అమరవీరుల కుటుంబాలకు పంచాలి

మొదటి పేజీ తరువాయి...

**కార్మికుల భద్రతకు ఎవరు బాధ్యత వహిస్తారు..?**

సింగరేణి కార్మికుల భద్రతకు ఎవరు బాధ్యత వహిస్తారని కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. సింగరేణిలో వన్ విజన్, వన్ ఫ్యామిలీ అంటారు కానీ ఆఫీసర్లకు ఒక రూల్, కార్మికులకు ఒక రూల్ నడుస్తుందన్నారు. కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డనే అయితే సింగరేణికి టెండర్లు లేకుండా గనులు ఇవ్వాలని తాను నిర్వహించిన మొదటి దఫా బాయి బాటలో డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఒక మైనింగ్ ఇచ్చి ఏదో గొప్పగా చెప్పుకుంటున్నారు కానీ మిగతా 16 గనులను కూడా సింగరేణికి ఇవ్వాలని కోరారు. బీజేపీ నిర్లక్ష్యం కారణంగా సింగరేణి కార్మికులకు చాలా అన్యాయం జరుగుతోందన్నారు. సింగరేణికి ఇచ్చిన తాడిచర్ల-2 సింగరేణియే ఆపరేట్ చేసేలా ఇవ్వాలని అప్పుడు మాత్రమే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తాడిచర్ల-1 మైనింగ్ ను దొడ్డిదారిన ప్రైవేట్ వాళ్లకు ఇవ్వటంతో కార్మికులకు చాలా అన్యాయం జరిగిందన్నారు. సింగరేణిలో 62 వేల మంది కార్మికులు, ఆఫీసర్లు ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 38 వేలకు పడిపోయిందన్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు వచ్చేలా బీఆర్ఎస్ గవర్నమెంట్ లో నేను ఎంతో కృషి కృషి చేశానని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు దాన్ని నాశనం చేశారని డబ్బు ఇచ్చిన వాళ్లకే ఆన్ ఫిట్ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు కచ్చితంగా నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు పెట్టి పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాలు క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత నెలకు ఒకసారి మెడికల్ బోర్డు పెట్టాలని కోరారు. మెడికల్ బోర్డు పెట్టకపోతే నిరాహార దీక్ష చేస్తా అని హెచ్చరించటంతో మెడికల్ బోర్డు పెడతామంటూ ప్రకటనలు ఇస్తున్నారని కానీ ప్రభుత్వం తరఫున స్పష్టమైన ప్రకటన చేయాలని లేదంటే ప్రజాస్వామ్యయుతంగా నిరాహార దీక్ష చేస్తానని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల కోసం ప్రాణాలకు తెగించి మేము పోరాటం చేసి చేసి చూపిస్తామని కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ సమావేశంలో హెచ్ ఎం ఎస్ నాయకులు రియాజ్ అహ్మద్ తెలంగాణ రక్షణ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి.వీరన్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బోడ జనార్ధన్,బానోత్ కిషన్ నాయక్,బానోత్ పవన్ నాయక్,కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ జగదీష్,ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి వాసం రామకృష్ణ,విద్యార్థి విభాగం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు లాకావత్ సురేష్ నాయక్,ఖలీల్,తెలంగాణ రక్షణ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్‌కు 78 సీట్లు

మొదటి పేజీ తరువాయి...

**సర్ అత్యంత కీలకం...** హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమం పైన ప్రత్యేక దృష్టి సారించాలని పార్టీ నేతలకు సూచించారు. ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్ నియమించిన బూత్ లెవెల్ ఆఫీసర్లకు (బీఎల్‌వోలకు) సరైన శిక్షణ, తగిన ఏర్పాట్లు ఇవ్వకపోవడంతో మొత్తం రాష్ట్రవ్యాప్తంగా సర్ కార్యక్రమం అత్యంత మందకొడిగా సాగుతున్నదని చెప్పారు. దీనివల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు ఫీడ్ బ్యాక్ వస్తోందన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ లాంటి అత్యధిక జనసాంద్రత ఉండే మహానగరంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫారాల పంపిణీ, వాటిలో ఓటర్ల నమోదు వంటి అంశాలపై సరైన అవగాహన లేకుండానే అధికారులను కేటాయించారని కిందటి స్థాయి నుంచి పార్టీ వర్గాలు ఇస్తున్న ఫీడ్‌బ్యాక్‌ను కేటీఆర్ ప్రస్తావించారు. అయితే సర్ అత్యంత కీలకమైన అంశమని.. 'ఒక వ్యక్తికి ఒకే ఓటు' ఉండాలన్న రాజ్యాంగ స్ఫూర్తి ఆధారంగా దొంగ ఓట్లు లేకుండా చూడాలని కోరారు. ఒకవైపు మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సంబంధించి ఉపఎన్నికల సందర్భంగా భారీగా బయటపడిన డబుల్ ఓట్లు, దొంగ ఓట్ల వ్యవహారాన్ని ప్రతి ఒక్క నాయకుడు గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్‌కు సంబంధించి పార్టీ నియమించుకున్న బూత్ లెవెల్ అసిస్టెంట్ల(బీఎల్ఏ) సహకారంతో ఏ ఒక్కరి ఓటు కూడా పోకుండా చూడాలన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్నందువల్ల డబుల్ ఓట్ల నమోదు లేదా ఇతర ప్రాంతాల వారిని ఆయా నియోజకవర్గాల్లో ఓటర్లుగా నమోదు చేయించే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. ఇలాంటి సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మద్దతుదారుల ఓట్లు పోయేలా ప్రయత్నం చేసే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరి ఓటు నమోదయ్యేలా చూడాలని, ఏ ఒక్కరి ఓటు అన్యాయంగా తొలగించబడకుండా చూడాలన్నారు. దీంతోపాటు ఆయా నియోజకవర్గాల్లో ఉన్న డబుల్ ఓట్ల పైన పార్టీ శ్రేణులు దృష్టి సారించాలన్నారు.

## జూలై 10న చింతకానిలో

# భారీ రైతు ఆశీర్వాద సభ

మొదటి పేజీ తరువాయి...

జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 3 లక్షల మంది రైతులు ఈ సభకు హాజరవుతారని అంచనా వేస్తున్నామని తెలిపారు. ప్రతి రైతు ఈ కార్యక్రమానికి విచ్చేసి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. రైతులే రాష్ట్రానికి వెన్నెముక అని, రైతులకు ప్రతి అడుగులో అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని చెప్పారు.గత ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద పదేళ్లలో మొత్తం రూ.72 వేల కోట్లు మాత్రమే అందించిందని, తమ ప్రభుత్వం కేవలం రెండున్నరేళ్లలోనే రైతు భరోసా క్రింద రూ.35,830 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిందని తెలిపారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఒక లక్ష 67 వేల 877 కోట్లను వెచ్చించిందన్నారు. రైతు రుణమాఫీ, ధాన్యానికి బోనస్, పంటల బీమా, పంట నష్టపరిహారం, ఉచిత విద్యుత్, విద్యుత్ సబ్సిడీ, వ్యవసాయ యాంత్రీకరణ వంటి పలు రైతు సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఈ నిధులను వినియోగించినట్లు వివరించారు. కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సహాయాన్ని అందిస్తున్నామని వెల్లడించారు.ఖమ్మం జిల్లా అంటేనే వ్యవసాయానికి ప్రతీక అని, నాగార్జునసాగర్ వంటి ప్రధాన సాగునీటి ప్రాజెక్టులతో ఈ ప్రాంతం వ్యవసాయాభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. రైతుల సంక్షేమంపై ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని, భవిష్యత్తులో రైతులకు మరింత మేలు చేసే కార్యక్రమాలను అమలు చేస్తామని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు.

# రీ-డిజైన్ పేరుతో నిలువు దోపిడీ

మొదటి పేజీ తరువాయి...

16.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తే, అప్పటి ప్రాజెక్టును పక్కన పెట్టిన కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో అవినీతికి పాల్పడిందని ఆరోపించారు.బీఆర్ఎస్ హయాంలో ఎత్తిపోసిన నీరు నికరంగా కేవలం 74 టీఎంసీలు మాత్రమేనని, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లివ్వొచ్చని ఉత్తర తెలంగాణ రైతులను మాజీ మంత్రి హరీష్ రావు పచ్చి అబద్ధాలతో తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన వైనంపై ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చినా ఆ విషయాన్ని గత ప్రభుత్వం కప్పిపుచ్చిందని,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ తెచ్చిన అప్పుల భారాన్ని,విద్యుత్ ఛార్జీల బాకీలను చెల్లిస్తూ రైతుల పక్షాన నిలబడుతోందని తెలిపారు.కాంగ్రెస్ పాలనలో నిర్మించిన నాగార్జున సాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరకుండా ఉండగా,కాళేశ్వరం పేరుతో అవినీతి చేసిన బీఆర్ఎస్ నేతలకు ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని స్పష్టం చేస్తూ,త్వరలోనే తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పూర్తి చేసి గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లికి నీటిని తరలిస్తామని విజయరమణ రావు హామీ ఇచ్చారు.

## సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో

# వరి సాగు చేయొద్దు

మొదటి పేజీ తరువాయి...

వాస్తవ పరిస్థితులను తెలుసుకుని పంటలు సాగు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.సూపర్ ఎల్‌నినో ప్రభావం, జలాశయాల్లో నీటి కొరతపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.

**వరద పర్యవేక్షణలో అధికారుల పాత్ర కీలకం**

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

వాతావరణం,వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజాప్రతినిధులు,రైతులకు సమాచారం అందించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.నీటి లభ్యతకు అనుగుణంగా విత్తనాల సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని,జూలై 15 తర్వాత జలాశయాల్లో నీటి నిల్వలను సమీక్షించి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.

**వరద ముప్పుపై అప్రమత్తం**

**-ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాల్లో వరద పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు.ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద వస్తే వెంటనే నీటిని ఎత్తిపోసేలా పంపింగ్ వ్యవస్థలను సిద్ధంగా ఉంచాలని,అప్పటివరకు అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

**సూపర్ ఎల్‌నినోపై అప్రమత్తం**

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

సూపర్ ఎల్‌నినో పరిస్థితి వాస్తవమని,ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు.రాష్ట్రంలో 132 లక్షల ఎకరాల సాగు లక్ష్యానికి గాను ఇప్పటివరకు 55లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగిందన్నారు.జిల్లాలోని నీటి వనరుల పరిస్థితిని పరిశీలించి పంటల వైవిధ్యీకరణను విస్తృతంగా ప్రోత్సహించాలని,ఆయిల్‌పామ్,ఉద్యాన పంటలు,పట్టు పరిశ్రమకు అనుకూల పంటలు,తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించాలని సూచించారు.ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని,రైతులకు వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,జిల్లా సహకార అధికారి శ్రీమాల,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతలో రాజీ లేదు

## పనుల్లో ఆలస్యం, నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులపై సమీక్ష
- అభివృద్ధి పనుల్లో వేగం, నాణ్యతకు ప్రాధాన్యం.
- 600 కోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల పైన సమీక్ష
- మహబూబ్ నగరానికి శాశ్వత మురుగునీటి సమస్య పరిష్కారం లక్ష్యం
- మూడు ఆధునిక STPs తో మురుగునీటి శుద్ధి, పునర్వినియోగం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జూలై 09:

మహబూబ్ నగర అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు మౌలిక సదుపాయాలను సమగ్రంగా మెరుగుపరచడమే లక్ష్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులపై ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో జరిగిన ఈ సమావేశంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామాంజులు రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర కార్పొరేషన్‌లో నూతనంగా విలీనమైన గ్రామాలు, కొత్తగా ఏర్పడిన కాలనీలను సమగ్రంగా సర్వే చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశిం చారు. నగర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధి డిజైన్‌ను ఆయన పరిశీలించారు. అలాగే అమృత్ పథకం కింద నగరంలో నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకుల పనుల పురోగతిని సమీక్షించి, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం అందేలా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికా బద్ధంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయా ల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. నగరాన్ని ఆధునిక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయడంలో భాగంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే గారు అధికారులను ఆదేశించారు. నగరంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని పేర్కొన్నారు. 600 కోట్ల వ్యయంతో అమలు చేయనున్న ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రణాళిక, అమలు విధానం, పనుల దశలు, సమయపట్టికపై కూలంకషంగా చర్చించారు. ఈ



ప్రాజెక్ట్ పూర్తయితే నగరంలోని మురుగునీటి సమస్య పూర్తిగా నివారించబడటంతో పాటు పరిశుభ్రతలో గణనీయమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. పనులను ఒకేసారి సమగ్ర ప్రణాళికతో ప్రారంభించాలని, ఎక్కడా నాణ్యతా లోపాలు చోటు చేసుకోకుండా అధికారులదే పూర్తి బాధ్యత అని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. కాలనీల్లో అనధికారికంగా గుంతలు తవ్వడం, పైపులు వేయడం వంటి చర్యలను కఠినంగా అడ్డుకోవాలని ఆదేశించారు. పనులు చేపట్టే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సమన్వయంతో పనులు నిర్వహించాలని సూచించారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా నగరంలో మూడు మురుగునీటి శుద్ధి కర్మాగారాలు ఏర్పాటు చేసి, ఇళ్ల నుంచి, పరిశ్రమల నుంచి వచ్చే మురుగునీటిని శుద్ధి చేసి పర్యావరణానికి హాని కలగకుండా పునర్వినియోగం చేసే విధంగా వ్యవస్థను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తయిన తర్వాత మహబూబ్ నగరం మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా, అందంగా మారుతుందని, ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ నగర రూపురేఖలను మార్చే కీలక మైలురాయిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, నిర్దేశిత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో నిర్లక్ష్యం, ఆలత్వం వంటి వాటిని అసలు సహించబోమని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని, పనుల సమయంలో సహనంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసే రూట్ మ్యాప్‌ను ఆయన పరిశీలించారు.

## కేసీఆర్‌కు నమ్మకం లేకనే హరీశ్‌రావును ఆ పదవి నుంచి తొలగించారు



హైదరాబాద్, జులై 9 : మాజీ మంత్రి హరీశ్‌రావుకి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇరిగేషన్‌లో హరీశ్‌రావు నిష్ణాతుడైతే వాళ్ల మామ కేసీఆర్ ఆయనను మంత్రి పదవి నుంచి మొదట్లో ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు. హరీశ్‌రావుపై కేసీఆర్‌కు నమ్మకం లేకనే మంత్రి పదవి నుంచి తీసేశారని విమర్శించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో వచ్చే వేసవి వరకు రిపేర్లు పూర్తి అవుతాయని తెలిపారు. బ్యారేజీలో డ్యామేజీల మరమ్మతులు చేయడానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తున్నామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు తనకు మంత్రి పదవి ఇవ్వాలని అంటున్నారని.. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి చెప్పినట్లుగా హరీశ్‌రావు తమ పార్టీలో చేరుతారా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు వ్యాఖ్యలపై సరైన సమయంలో సవివరంగా తాము సమాధానం చెబుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



రుద్రంగి, జూలై 09, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని దసరా నాయక్ తండాలో శ్రీ జగదాంబ మేరమ్మ యాడి శ్రీ సంతు సేవలల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. తండా ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం గ్రామ పెద్దలు, నిర్వాహకులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. గిరిజనుల ఆధ్యాత్మిక సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తండాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండా వాసులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో హాజరు శాతం పెంచాలి

**– గ్రామ సభల ద్వారా భూముల రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్ బి.ఎస్. లత**




జగిత్యాల్ ప్రతినిధి జులై 9 (ప్రజా కలం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులు, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వేపై గ్రామ సభ నిర్వహించారు. రీ-సర్వే చట్టపరమైన విధానాలు, భూ కొలతల ప్రక్రియ, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థులకు అధికారులు అవగాహన కల్పించారు. గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం ఉప్పుమడుగు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల హాజరు, పోషకాహార పంపిణీ, పరిశుభ్రతను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, భూమి కొలతల ఏడీ కిషన్ ప్రసాద్, తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన ఐపీఎస్ విద్యార్థులు



సుల్తానాబాద్,జూలై 09:(ప్రజాకాలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో నిర్వహించిన అండర్-17బాలుర,బాలికల షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు డి.ప్రియదర్శిని,వై.సమన్విత,బి.మణికంఠ అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని కోచ్ బొల్లి సత్యనారాయణ తెలిపారు.ఈ నెల 10 నుంచి 12వ వరకు వికారాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు జిల్లా తరఫున పాల్గొననున్నారని ఆయన వెల్లడించగా,విద్యార్థుల ప్రతిభను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు.క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులు శారీరకంగా,మానసికంగా దృఢంగా ఎదుగుతారని,ఈ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని వారు ఆకాంక్షించారు.క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్న ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, సతీష్,జ్యోతి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుక్కులు పెన్నులు పంపిణీ

ఇబ్రహీంపట్నం జూలై 9( ప్రజా కలం ప్రతినిధి)



ప్రతి పేద విద్యార్థికి విద్య భారం కాకూడదు" అనే లక్ష్యంతో 2014లో స్థాపించబడిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ గత 12 ఏళ్లుగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం సేవలందిస్తోంది 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈరోజు ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు మరియు ఇతర విద్యా సామగ్రిని మొత్తం.28 విద్యార్థులకు అందించడం జరిగింది.

# విద్యార్థుల ఫలితాల మెరుగుదలకు ఎఫ్‌ఎల్‌ఎన్‌పై ప్రత్యేక దృష్టి

**– ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, గణితంలో కనీస సామర్థ్యాలు పెంపొందించాలి**

**– ఉత్తమ పాఠశాలలకు ప్రోత్సాహం.. – వెనుకబడిన పాఠశాలలకు ప్రత్యేక కార్యాచరణ**

**– జిల్లా స్థాయి ఎఫ్‌ఎల్‌ఎన్ సమీక్ష సమావేశంలో కలెక్టర్ బి. సత్యప్రసాద్**

జగిత్యాల ప్రతినిధి జులై 9 (ప్రజాకలం)

జిల్లాలో విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపర్చేందుకు ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్స్‌లో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పదో తరగతి విద్యార్థుల్లో కూడా కొందరు కనీస అభ్యాస సామర్థ్యాలను సాధించలేకపోవడం ఆందోళనకరమని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రాథమిక స్థాయి నుంచే ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, గణితంలోని ప్రాథమిక నైపుణ్యాలపై పట్టు కల్పించేలా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలకు మాసవారీ లక్ష్యాలు నిర్దేశించి వాటి పురోగతిని ప్రతి నెల సమీక్షిస్తామని తెలిపారు. ఉత్తమ ప్రగతి సాధించిన పాఠశాలలు, ఉపాధ్యాయులను అభినందించి ప్రోత్సహిస్తామని, వెనుకబడిన పాఠశాలలకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి అభ్యాస ఫలితాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో పీజీఐలో జగిత్యాల జిల్లా ద్వితీయ స్థానం సాధించడం గర్వకారణమని పేర్కొన్న కలెక్టర్, గత విజయాలతో సంతృప్తి చెందకుండా ప్రతి విద్యార్థి గ్రేడ్‌కు తగిన అభ్యాస సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.సింగిల్ టీచర్



పాఠశాలలు, మల్టీగ్రేడ్ తరగతులు, తక్కువ హాజరు, బోధనా సామగ్రి వినియోగంలో లోపాలు, రెమెడియల్ టీచింగ్ అవసరం వంటి సవాళ్లను సమిష్టిగా అధిగమించాలని సూచించారు. బేస్‌లైన్, మిడ్‌లైన్, ఎండ్‌లైన్ అంచనాల ద్వారా విద్యార్థుల పురోగతిని నిరంతరం పరిశీలించి, వెనుకబడిన వారికి ప్రత్యేక బోధన అందించాలని అన్నారు. భావనాత్మక, సృజనాత్మక, కార్యకలాపాల ఆధారిత, విద్యార్థి కేంద్రిత బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి నెల ఉత్తమ ఉపాధ్యాయులు, ఉత్తమ పాఠశాలలు, వినూత్న బోధనా విధానాలను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. 100 శాతం లక్ష్యాలను సాధించిన పాఠశాలలను స్వయంగా సందర్శించి, ఆయా పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని కలెక్టర్ వెల్లడించారు. నాణ్యమైన బోధనతో జగిత్యాల జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి కె. రాము, ఏఎంఓ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్పీలు అభయ్ రాజ్, విజయ్, జయంత్, ప్రవీణ్, మహేశ్, ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంతో పోటీ పడే నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**సృజనాత్మక ఆలోచనలతో కొత్త అవకాశాలను దక్కించుకోవాలి – ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**టీ-హబ్, టీ-వర్క్స్ సందర్శించిన మెట్‌పల్లి-కోరుట్ల డిగ్రీ కళాశాలల విద్యార్థులు**



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 9 (ప్రజాకలం)

ప్రపంచంతో పోటీ పడే స్థాయిలో నైపుణ్యాలను పెంపొందించుకుని సృజనాత్మక ఆలోచనలతో కొత్త అవకాశాలను దక్కించుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రపంచ స్థాయి అవకాశాలు, స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి, కోరుట్ల డిగ్రీ కళాశాలల విద్యార్థులు హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక టీ-హబ్, టీ-వర్క్స్ సంస్థలను సందర్శించారు. ఈ విద్యా పర్యటనలో విద్యార్థులకు స్టార్టప్‌ల స్థాపన, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామిక అవకాశాలు, పరిశోధన, ఆవిష్కరణలపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. డిగ్రీ పూర్తి చేయడమే విజయానికి అంతిమ లక్ష్యం కాదని, సృష్టించుకోవాలని విద్యార్థులకు సూచించారు.ప్రపంచంతో పోటీ పడే స్థాయిలో నైపుణ్యాలను పెంపొందించుకుని సృజనాత్మక ఆలోచనలతో కొత్త అవకాశాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీ-హబ్, టీ-వర్క్స్ సంస్థలు యువతలో ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తూ, స్టార్టప్‌ల స్థాపన, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి, పరిశ్రమలతో అనుసంధానం, మెంటరింగ్, పెట్టుబడుల అవకాశాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ అవకాశాలను గ్రామీణ విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను ప్రపంచానికి చాటాలని పిలుపునిచ్చారు. సందర్శనలో భాగంగా విద్యార్థులు స్టార్టప్‌లు ఎలా ప్రారంభమవుతున్నాయి, వినూత్న ఆలోచనలు విజయవంతమైన సంస్థలుగా ఎలా రూపుదిద్దుకుంటున్నాయని, అత్యాధునిక యంత్రాలు, ప్రోటోటైపింగ్ కేంద్రాలు, పరిశోధన సౌకర్యాలు ఎలా పనిచేస్తున్నాయో ప్రత్యక్షంగా పరిశీలించారు. యువతకు అందిస్తున్న శిక్షణ, సాంకేతిక సహకారం,పారిశ్రామిక మార్గదర్శకత్వంపై విలువైన అవగాహన పొందారు.ఈ విద్యా పర్యటన తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని, సృజనాత్మక ఆలోచనలకు కొత్త దిశ చూపిందని, ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా ఉద్యోగాలను కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే సంకల్పాన్ని బలోపేతం చేసిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇలాంటి విద్యా, విజ్ఞాన, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## వి.బి.జి.రామ్‌జీ పథకంతో శాశ్వత ప్రభుత్వ ఆస్తులు నిర్మించాలి

**గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను శాస్త్రీయంగా రూపొందించాలి - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

జగిత్యాల ప్రతినిధి జూలై 9 (ప్రజాకలం)

వి.బి.జి.రామ్‌జీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించి గ్రామాల్లో శాశ్వత ప్రభుత్వ ఆస్తుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టరేట్‌లో సారంగాపూర్, బీర్‌పూర్, రాయికల్, జగిత్యాల రూరల్, జగిత్యాల అర్బన్, ధర్మపురి, బుగ్గారం, ఎండపెల్లి, వెల్గటూర్, గొల్లపెల్లి మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్, ఎంపీడీవో చిరంజీవి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, వి.బి.జి.రామ్‌జీ పథకం, నరేగా పథకంలో వచ్చిన మార్పులను వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థంగా వినియోగించి అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ స్థానిక వనరులను గుర్తించి ఆదాయాన్ని పెంచుకునే ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, తడి--పొడి చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ఘన వ్యర్థాల నిర్వహణను ప్రతి ఇంటి నుంచే ప్రారంభించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జూలై 1 నుంచి అమల్లోకి వచ్చిన వి.బి.జి.రామ్‌జీ పథకం ద్వారా ఉపాధితో పాటు గ్రామాలకు శాశ్వతంగా ఉపయోగపడే ఆస్తుల నిర్మాణమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో నరేగా నిధులు ఎక్కువగా సీసీ రోడ్లు,



డ్రైనేజీలకే వినియోగించగా, కొత్త పథకంలో పాఠశాలలు, అంగన్‌వాడీలు, గ్రంథాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, గోదాములు, కోల్డ్ స్టోరేజీలు, బస్‌స్టాండ్లు, సోలార్ వీధి దీపాలు తదితర 318 రకాల అభివృద్ధి పనులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌లు, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, ప్రహరీ గోడల నిర్మాణాన్ని ఈ పథకం ద్వారా చేపట్టాలని సూచించారు.

గ్రామపంచాయతీలు మొత్తం నిధుల్లో కనీసం 50 శాతం శాశ్వత ఆస్తుల సృష్టికే కేటాయించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లు, డ్రైన్లకే పరిమితం కాకుండా గ్రామాలకు తరతరాల పాటు ఉపయోగపడే అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ్ గౌడ్, జెడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, డీఆర్‌డీఓ రఘువరన్, డీపీఓ మధుసూదన్, ఎంపీడీవో చిరంజీవి, సంబంధిత జిల్లా అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి గురుకుల విద్యాలయాన్ని తనిఖీ చేసిన అధికారులు

**ఆహార నాణ్యత, పరిశుభ్రత, విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూలై 9 (ప్రజా కలం)



మెట్‌పల్లి పట్టణంలోని టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్.జే.సి. బాలికల గురుకుల విద్యాలయాన్ని మండల వైద్యాధికారిఎల్లాల అంజిత్ రెడ్డి, ఎంపీడీవో మహేందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వంటగది పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, హాస్టల్ పరిసరాల పారిశుద్ధ్యం, సిబ్బంది విధుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు.విద్యార్థినులకు పరిశుభ్రమైన, పోషకాహారం అందించడంతో పాటు హాస్టల్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆహార పదార్థాల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ విద్యార్థులకు మెరుగైన సేవలు అందిం చాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యార్థినులకు మెరుగైన వసతులు, సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని మండల వైద్యాధికారి ఎల్లాల అంజిత్ రెడ్డి, ఎంపీడీవో మహేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.

## గ్రామ దేవతలకు బోనాలు సమర్పణ



రుద్రంగి, జూలై 09,(జూలై 09) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో గురువారం మున్నూరు కాపు పెద్ద సంఘం ఆధ్వర్యంలో గురువారం గ్రామ దేవతలైన పోచమ్మ, ఎల్లమ్మ, మారెమ్మ, పెద్దమ్మ, తాతమ్మలకు బోనాల మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు బోనాలను తలపై మోసుకుంటూ డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సంప్రదాయం ప్రకారం యాట పిల్లలను కొయ్యడం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి గ్రామ ప్రజలకు సుఖశాంతులు, రైతులకు సమృద్ధిగా పంటలు, ప్రతి కుటుంబానికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. డప్పు వాయిద్యాల మోతతో గ్రామమంతా భక్తిమయ వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పెద్ద సంఘం సభ్యులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల మహోత్సవాన్ని విజయవంతం చేశారు. భక్తి, సంప్రదాయం, గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన ఈ వేడుక స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.

## అట్టహాసంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

**- ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం**

పెద్దపల్లి,జూలై 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 78వ ఆవిర్భావ దినోత్సవం మరియు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని



పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టి విద్యార్థి ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏబీవీపీ తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రటరీ అలివేలి రాజు మాట్లాడుతూ విద్యార్థులను దేశభక్తులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏబీవీపీ,1949లో ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల సమస్యల పరిష్కారం,విద్యా సంస్కరణలు మరియు సామాజిక బాధ్యతలో అగ్రగామిగా నిలుస్తోందని స్పష్టం చేశారు. 1975 ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం విద్యార్థులు చేసిన పోరాటం నుండి జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు మరియు ఈశాన్య భారత భద్రత వంటి జాతీయ అంశాల వరకు ఏబీవీపీ చైతన్యం నింపుతూనే ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యారంగంలో ఫీజుల నియంత్రణ,నాణ్యమైన విద్య,ఉపాధి అవకాశాల కల్పన కోసం నిరంతర పోరాటాలు చేస్తూనే,రక్తదాన శిబిరాలు,పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి వంటి సేవా కార్యక్రమాలతో ఏబీవీపీ మ్యాన్ మేకింగ్ మిషన్ గా సమాజ నిర్మాణంలో భాగస్వామ్యమవుతోందని అలివేలి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ అజయ్,జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్,నాయకులు అరవింద్,దినేష్, గణేష్,అజయ్,జశ్వంత్,కార్తీక్,రిషిక్,ఆదిత్య, రమ్యశ్రీ,పల్లవి, ప్రవళిక తదిత నాయకులు,పూర్వ కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సిరికొండ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బుగ్గారం, జూలై 09 : ( ప్రజా కలం ప్రతినిధి )జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం బుగ్గారం మండలం సిరికొండ గ్రామం లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం తో వచ్చిన సీసీ రోడ్డు పనులు స్థానిక సర్పంచ్ పంచిత ధర్మరాజు, ఉప సర్పంచ్ గజ్జెల విజయ్ లతో కలిసి ప్రారంభించిన బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగునూరి నర్సగౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుగ్గారం మండల అన్ని గ్రామాల్లో ప్రజల సౌకర్యము కోసం ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు అనుపురం సతీష్, ముదిరాజ్ సంఘ సభ్యులు బట్టు రాజయ్య, తునికి రాజయ్య, జంగా మల్లేష్, రాకేష్, అనిల్, బట్టు హరీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా కలం
శుక్రవారం, జూలై 10, 2026

# ఆరేళ్లలో 67 లక్షల సైబర్ నేరాలు

ప్రపంచం మొత్తం మీద డిజిటల్ డేటాలో భారతదేశం ఇప్పుడు 20 శాతానికి చేరుకుంది. డిజిటల్ చెల్లింపులు, స్మార్ట్‌ఫోన్ వినియోగం విపరీతంగా పెరగడంతో సైబర్ నేరాలు కూడా భారీగా పెరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్లు కృత్రిమ మేధస్సు (ఎఐ), డీప్‌ఫేక్ టెక్నాలజీ ఉపయోగించి వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లతో ప్రజలను మోసగిస్తున్నారు. కొన్ని కోట్లు కొల్లగొడుతున్నారు. 2019- 2025 వరకు 67.32 లక్షల సైబర్ నేరాల కేసులు నమోదయ్యాయి. వీటిలో రెండింట మూడొంతులు అంటే 43.22 లక్షల కేసులు గత రెండేళ్ల లోనే నమోదు కావడం గమనార్హం. గత ఆరేళ్లలో సైబర్ మోసాల ద్వారా సుమారు రూ. 55,000 కోట్లు బాధితులు నష్టపోయారు. అంటే ప్రతి ఐదు రూపాయల్లో నాలుగు రూపాయలు సైబర్ మోసాల ఖాతాకే చేరాయి. అంతేకాదు అశ్లీల పదజాలం కూడా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లద్వారా వ్యాప్తి చెందుతోంది.రేప్ వీడియో, చైల్డ్ వీడియో ద్వారా పిల్లలకు సంబంధించిన అసభ్యకరమైన పదజాలంతో పెయిడ్ యాడ్స్ కనిపించాయని వాటిని క్లిక్ చేసిన వినియోగదారులు టెలిగ్రామ్ ఛానెళ్లకు మళ్లించి ఆ వీడియోలను విక్రయిస్తున్నారని ఓ మీడియా సంస్థ బయటపెట్టగా ప్రభుత్వం స్పందించి ఆ కంటెంట్‌ను వెంటనే తొలగించాలని సంబంధిత మెటా సంస్థను గట్టిగా హెచ్చరించింది. ఇలాంటి సంఘటనలు చాలా పెద్ద సమస్యలో ఓ చిన్నభాగం మాత్రమే. రోజురోజుకూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుండగా, అంతకన్న వేగంగా సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. వీటి నియంత్రణకు ప్రత్యేక నియంత్రణ చట్టాన్ని పరిశీలిస్తోంది. ఇప్పటివరకు డీప్‌ఫేక్స్, ఇతర సమస్యలను నివారించడానికి ప్రభుత్వం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి)చట్టంపై ఆధారపడుతూ వచ్చింది అయితే ఎఐ వ్యవస్థలు కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి, సాంకేతికతను సురక్షితంగా మార్చడానికి ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకు రావాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రపంచం లోనే అతిపెద్ద డిజిటల్ పర్యావరణ వ్యవస్థ మనకు ఏర్పాటైంది. ఇందులో ఆధార్, యుపిఐ, ఓఎన్‌డిసి వ్యవస్థలు ఇమిడి ఉన్నాయి. ఆధార్ వల్ల ప్రజల గుర్తింపు స్థిరీకరణ జరగడమే కాక, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు నేరుగా చేరడానికి ఉపయోగపడుతుంది. యుపిఐ అన్నది తక్షణ చెల్లింపుల వ్యవస్థ. స్మార్ట్‌ఫోన్ ద్వారా చిల్లర వ్యాపారం నుండి పెద్దపెద్ద లావాదేవీల వరకు సెకన్లలో డబ్బులు పంపడానికి, స్వీకరించడానికి తోడ్పడుతోంది. ఓఎన్‌డిసి వాణిజ్య రంగాన్ని వికేంద్రీకరించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న ఓపెన్ నెట్‌వర్క్. దీని ద్వారా చిన్న వ్యాపారులు, స్థానిక విక్రేతలు, కూడా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించవచ్చు. ఈ ప్లాట్‌ఫారాలన్నీ సామాన్యుల దైనందిన జీవితాన్ని ఎంతో సులభతరం చేశాయి. ఇవి పాలనా వ్యవహారాలను, ఆర్థిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చాయి.ఈ సౌకర్యాలు ఎలా ఉన్నా డిజిటల్ దాడులు విస్తరించే ప్రమాదాలు కూడా పెరిగాయి. కృత్రిమ మేధస్సు సహాయంతో జరిగే సైబర్ దాడులను గుర్తించడం, వాటిని నివారించడం చాలా కష్టంగా మారుతోంది. ఈ దాడులు బ్యాంకింగ్, టెలికమ్యూనికేషన్స్, రక్షణ (డిఫెన్స్), విద్యుత్, ఆరోగ్య భద్రతరంగాలకు తీవ్రమైన ముప్పును కలిగిస్తున్నాయి. కృత్రిమ మేధస్సు ఆధారంగానే సైబర్ నేరగాళ్లు అత్యంత నమ్మదగిన ఫిషింగ్ ఈ మెయిల్స్, డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ గుర్తింపులు, అధునాతన మాల్వేర్‌ను సృష్టిస్తున్నారు. సైబర్ సెక్యూరిటీ కనిపెట్టలేని విధంగా నిరంతరం తమ కోడ్‌ను మార్చుకునే మాల్‌వేర్‌ను సృష్టిస్తున్నారు. ఇప్పుడు అందుబాటులో ఉన్న ఎఐ టూల్స్ సహాయంతో హ్యాకర్లు సాఫ్ట్‌వేర్‌లో లోపాలను అందరికన్నా ముందుగానే పసిగట్టి దాడులకు పాల్పడుతున్నారు. వీటిని నివారించడం సైబర్ సెక్యూరిటీ నిపుణులకు పెద్ద సవాలుగా మారింది. సైబర్ ముప్పులను నివారించడానికి ప్రభుత్వం అనేక ఆవిష్కరణలను ప్రవేశపెట్టింది. ఇండియా ఎఐ మిషన్‌తోపాటు ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఇఆర్‌టి ఇన్) వ్యవస్థను బలోపేతం చేసింది. జీరో ట్రస్ట్ అనే పద్ధతిని స్వీకరించింది.సాధారణ భద్రత విధానాల్లో ఒకసారి నెట్‌వర్క్ లోకి ప్రవేశించిన ఎవరినైనా లేదా ఏదైనా పరికరాన్ని నమ్ముతారు. కానీ జీరో ట్రస్ట్ విధానంలో, నెట్‌వర్క్ లోపల ఉన్నా లేదా బయట ఉన్నా ఎవరినీ గుడ్డిగా నమ్మరు. ఆ వినియోగదారుడి పనికి అవసరమైన డేటా, ఫైల్స్ లేదా అప్లికేషన్‌కు మాత్రమే అనుసంధానం కలుగుతుంది. దీనివల్ల డేటా రక్షణ కలుగుతుంది. సైబర్ దాడుల నుండి డేటాను కాపాడుకోడానికి ప్రభుత్వ ఏజెన్సీలు సిఇఆర్‌టి ఇన్ వంటి సంస్థలు భద్రతా లోపాలను గంటల వ్యవధి లోనే పరిష్కరించాలన్న నిబంధనలు తీసుకు వస్తున్నారు. భారత్ ఏ దేశంపై ఆధారపడకుండా ఇప్పుడు స్వంతంగా కృత్రిమ మేధస్సు సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది. రూ.10,300 కోట్లకు పైగా బడ్జెట్‌తో కేంద్ర ప్రభుత్వం ఇండియా ఎఐ మిషన్‌ను ప్రారంభించింది. లక్షలాది మందికి ఉపయోగపడేలా జిపియు కంప్యూటింగ్ (గ్రాఫింగ్ ప్రాసెసింగ్ యూనిట్), స్టార్టప్ ఫండింగ్ వ్యవస్థలను అందుబాటు లోకి తెస్తోంది. ఏదేమైనా ఈ ప్రయత్నాలన్నీ విచ్ఛిన్నంగానే ఉంటున్నాయి. 2024లో దేశవ్యాప్తంగా మొత్తం 1,01,118 సైబర్ నేరాలు నమోదయ్యాయి. కాగా తెలంగాణలో వాటి సంఖ్య 27,230. అంటే తెలంగాణ వాటానే 27%గా నమోదయింది. రాష్ట్రంలో రోజుకు సగటున 75 సైబర్ నేరాల కేసులు నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇదే తరహాలో కర్ణాటకలో 21,993 కేసులు నమోదై రెండోస్థానంలో నిలిచింది. సైబర్ నేరాల్లో ఆర్థిక మోసాల బారిన పడుతున్న బాధితుల్లో తెలంగాణ వాసులు దేశంలోనే మొదటిస్థానంలో ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.క్రైమ్‌రేట్ ఏకంగా 71.1 : ఒకవైపు సైబర్ నేరగాళ్ల ముఠాలు తెలంగాణ వాసుల్నే లక్ష్యంగా చేసుకొని ఆర్థిక దోపిడీకి పాల్పడుతుంటే మరోవైపు అభియోగాల నమోదు రేటు అధమ స్థానంలో ఉండటం విస్తుగొలుపుతోంది. జనాభా ఆధారంగా రాష్ట్రంలో క్రైమ్‌రేట్‌ను పరిగణనలోకి తీసుకుంటే ఏకంగా 71.1గా నమోదు అయింది. రెండోస్థానంలో ఉన్న కర్ణాటకలో అది 32.2. దేశవ్యాప్త సగటు 7.4 మాత్రమే ఉంది. రాష్ట్రంలో సైబర్ నేరాల తీవ్రత విషయంలో పోలీస్‌శాఖ వాదన మరోలా వినిపిస్తోంది. తమకు అందుతున్న ప్రతీ ఫిర్యాదుపై కేసు నమోదు చేస్తుండటంతోనే కేసుల సంఖ్య ఎక్కువగా కనిపిస్తోందని పోలీసులు చెబుతున్నారు. ఏదేమైనా కేసుల నమోదులో ప్రథమ స్థానంలో ఉన్న తెలంగాణ పోలీసులు అభియోగపత్రాల నమోదు రేటులో మాత్రం ఘోరంగా విఫలమవుతున్నట్లు గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. రాష్ట్రంలో ఈ సగటు కేవలం 16.2 కాగా దేశవ్యాప్త సగటు ఏకంగా 31.6గా నమోదయింది.వీటికి సంబంధించిన ఏజెన్సీలు వేటికి అవే స్వతంత్రంగా పనిచేస్తున్నాయి తప్ప సమన్వయం కనిపించడం లేదు. ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్ (14 సి)ను బలోపేతం చేయడం ద్వారా కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య సమన్వయం పెరిగి సైబర్ బెదిరింపుల ముప్పును ఎదుర్కోగలుగుతారు. భారత దేశం తన ఎఐ వ్యూహంలో కేవలం సాంకేతికతను అభివృద్ధి చేయడమే కాక, దానిని సైబర్ దాడుల నుండి రక్షించుకునే సామర్థ్యాన్ని కూడా పెంపొందించుకోవడం తప్పనిసరి.

# ఆధునిక సాంకేతికతతో భూముల రీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## ప్రతి జిల్లాలో తొలి దశలో 70 గ్రామాల్లో రీ సర్వే - రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్




జగిత్యాల ప్రతినిధి జులై 9 (ప్రజాకలం)

రాష్ట్రంలో భూముల రీ సర్వేను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శకంగా నిర్వహించి ప్రతి భూమికి స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.భూముల రీ సర్వే, నక్ష భూముల అంశాలపై గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ కుమార్ మాట్లాడుతూ, తొలి దశలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సర్వేతో ప్రతి సర్వే నంబర్‌కు స్పష్టమైన యాజమాన్య హక్కులు నిర్ధారించడంతో పాటు ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ యూనిక్ నంబర్ కేటాయించనున్నట్లు వెల్లడించారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సర్వే నిర్వహించాలని, ప్రతి గ్రామంలో గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామసభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులను భాగస్వాములను చేయాలని తెలిపారు. రీ సర్వే కోసం రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, సోమవారం నుంచి సర్వేయర్లు, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి అనంతరం సర్వే ప్రారంభించాలని ఆదేశించారు.రీ సర్వే పూర్తయ్యే వరకు రెగ్యులర్ సర్వేయర్లలో 25 శాతం మందిని రొటేషన్ పద్ధతిలో విధుల్లో వినియోగించాలని, లైసెన్స్‌డ్ సర్వేయర్ల పని తీరును శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యంపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, 60 రోజులకు మించి ఏ దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. పెండింగ్ దరఖాస్తులను అత్యవసరంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, గత రెండు నెలలుగా భూ భారతి వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు, బఫరింగ్ కారణంగా పరిష్కరించిన దరఖాస్తులను కూడా అప్‌లోడ్ చేయలేకపోతున్నామని కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. సాంకేతిక సమస్యలు పరిష్కారమైతే పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించగలమన్నారు. జిల్లాలో భూధార్ ప్రాజెక్టు కింద ఎంపికైన 70 గ్రామాల్లో ఇప్పటివరకు ఐదు గ్రామసభలు నిర్వహించామని, మిగిలిన 65 గ్రామాల్లో ప్రతి రోజు రెండు గ్రామసభల చొప్పున నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, ఏడి (ల్యాండ్ సర్వే) కృష్ణప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ – మొదటి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే

## రీ సర్వే గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి




పెద్దపల్లి,జూలై 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

భూముల రీ సర్వేను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత పారదర్శకంగా నిర్వహించి ప్రతి భూమికి స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. భూముల రీ సర్వే,నక్ష భూముల అంశాలపై రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వేను దశలవారీగా చేపడుతోందని తెలిపారు.తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ సర్వేతో ప్రతి సర్వే నంబర్‌కు స్పష్టమైన యాజమాన్య హక్కులు నిర్ధారించడంతో పాటు ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ యూనిక్ నంబర్ కేటాయించనున్నట్లు తెలిపారు.డీజీపీఎస్,రోవర్స్,జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రీ సర్వే చేపట్టాలని ఆదేశించారు.రీసర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని,ఆయా గ్రామసభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు,మంత్రులను భాగస్వాములను చేయాలని సూచించారు.రీ సర్వేలో రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.సోమవారం నుంచి సర్వేయర్లు,జూనియర్ అసిస్టెంట్లు,సీనియర్ అసిస్టెంట్లు,ఇతర సిబ్బందికి బ్యాచ్‌ల వారీగా సమగ్ర శిక్షణ నిర్వహించి అనంతరం అన్ని గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.రీ సర్వే పూర్తయ్యే వరకు రెగ్యులర్ సర్వేయర్లలో 25 శాతం మందిని రొటేషన్ పద్ధతిలో విధుల్లో వినియోగించాలని తెలిపారు.లైసెన్స్‌డ్ సర్వేయర్ల పనితీరును శాఖ సర్వేయర్లు నిరంతరం పర్యవేక్షించాలని,డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రీ సర్వే పనులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు.ప్రతి గ్రామంలో రీ సర్వే నాణ్యతతో నిర్వహించాలని,సర్వేలో ఉపయోగించే ఆధునిక పరికరాల వినియోగాన్ని సాంకేతికంగా పర్యవేక్షించే వ్యవస్థ అందుబాటులో ఉందని,వాటిని సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు.రీ సర్వేలో పాల్గొనే లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం అందజేస్తుందని తెలిపారు.భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో అసాధారణ జాప్యం పై ఉన్నత న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ,సాధారణ విధులు నిర్వహించడానికి కోర్టు ఆదేశాలు అవసరమా అని హైకోర్టు ప్రశ్నించిందని తెలిపారు.ప్రస్తుతం ప్రతి అధికారి వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై హైకోర్టు వివరణ కోరుతోందని, స్పందించేందుకు నాలుగు వారాల గడువు లభించిందన్నారు.రెవెన్యూ కార్యాలయం లోనూ భూ భారతి దరఖాస్తులు 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని,పెండింగ్ దరఖాస్తులను అత్యంత త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో రెండు కొత్త తహసీల్దార్ కార్యాలయ భవనాలకు పరిపాలనా అనుమతులు లభించాయని,ప్రస్తుతం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ డిఆర్ఓ రాజేశ్వరి కలెక్టరేట్ ఏవో బి.ప్రకాష్,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆఫీసర్ సోమేశ్వర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాంకేతిక సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి

**- మండల ఉద్యానవన అధికారి బి.రాము**

ఓదెల,జూలై 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఆధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడిని సాధించవచ్చుని ఓదెల మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి.రాము అన్నారు.గురువారం మండలంలోని కొలనూరు, ఉప్పరపల్లి శివార్లలో కూరగాయల తోటలు,పామాయిల్ తోటలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు సాగులో అనుసరించాల్సిన మెళకువలపై ఆయన పలు సూచనలు చేశారు.కూరగాయల సాగులో ప్లాస్టిక్ మల్చింగ్ పద్ధతిని పాటించడం వల్ల నేల తేమ ఆవిరి కాకుండా నీటిని ఆదా చేయవచ్చుని,కలుపు మొక్కల బెడదను 90 శాతం వరకు అరికట్టి,పంట దిగుబడిని 15 నుండి 30 శాతం వరకు పెంచుకోవచ్చని ఆయన వివరించారు.మల్చింగ్ వల్ల వేసవిలో నేల వేడెక్కకుండా చల్లగా,చలికాలంలో వెచ్చగా ఉండి మొక్కల వేర్లను రక్షిస్తుందని,టమాటా,దోస వంటి పంటలు మట్టికి తగలకుండా నాణ్యంగా పెరుగుతాయని



ఆయన పేర్కొన్నారు.సేంద్రియ మల్చింగ్ వాడకం ద్వారా నేల సారవంతం అవుతుందని, ప్లాస్టిక్ మల్చింగ్ ద్వారా వైరస్ మరియు తెగుళ్ల వ్యాప్తి తగ్గుతుందని ఆయన తెలిపారు.వరి,పత్తి వంటి పంటలకు ప్రత్యామ్నాయంగా మార్కెట్ డిమాండ్ ఉన్న ఉద్యాన పంటలను సాగు చేస్తూ,డ్రిప్ పద్ధతిని అనుసరించాలని రైతులను కోరారు.ప్రభుత్వం అందిస్తున్న వంద శాతం సబ్సిడీ నారును వినియోగించుకుని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు అన్నడి శ్రీనివాస్ రెడ్డి,మల్లా రెడ్డి,రమేష్ పాల్గొన్నారు.

## మానసిక వికలాంగురాలు పై అత్యాచారం కేసులో నిందితునికి

# పది సంవత్సరాల జైలు శిక్ష

**– తీర్పు వెలువరించిన న్యాయమూర్తి సునీత రవీంద్ర రెడ్డి**

గొల్లపల్లి జూలై 09 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిదిలో మానసిక వికలాంగురాలు అయిన మహిళను 2024 జూన్ లో నిందితుడు ఓరుగంటి శ్రీనివాస్ 31 సంవత్సరాలు వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై ఐపీసి చట్టం కింద గొల్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ సతీష్ కేసు నమోదు చేయగా సి.ఐ రామ్ నరసింహారెడ్డి, కేసును దర్యాప్తు చేసి కోర్టు కి ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన మొదటి అదనపు జిల్లా ఉ సెషన్ జడ్జి సునీత రవీంద్ర రెడ్డి గురువారం నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 5000 రూపాయల జరిమాన, బాధిత మహిళా కు 1,50,000/- రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మహిళలు, విద్యార్థినులు తమపై జరిగే వేధింపులు, అన్యాయాల పై నిర్భయంగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ చేసి , న్యాయ నిరూపణ వేగవంతం చేసి శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన పీపీ బిట్ల నర్సయ్య ,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ రామ్ నరసింహ రెడ్డి, అప్పటి ఎస్.ఐ సతీష్ సి ఏం ఎస్ .ఎస్.ఐ శ్రీకాంత్ , కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్ , సి ఏం ఎస్ కానిస్టేబుల్ రాజు లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రణాళికాబద్ధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి,జూలై 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

గ్రామాల సమగ్రాభివృద్ధికి గ్రామాల అవసరాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని,చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని,మంజూరైన నిధులతో పూర్తయిన పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.గ్రామ వనరులను వినియోగించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.ప్రతి గ్రామ పంచాయతీ తమ పరిధిలో ఉన్న సహజ




వనరులు,స్థానిక ఆదాయ మార్గాలను గుర్తించి,పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు.ఆర్థికంగా బలోపేతం అయితేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని,గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని,ఘన వ్యర్థాల నిర్వహణ ప్రతి ఇంటి నుంచి ప్రారంభం కావాలన్నారు.తడి చెత్త,పొడి చెత్త,ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఉపాధి హామీ పథకంలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి 125 రోజుల పని దినాలు కల్పించాలని,తద్వారా కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే వీఓ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని,ప్రతి గ్రామ పంచాయతీ రాబోయే మూడు సంవత్సరాల కాలానికి సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకోవాలని,ఇది కేవలం పత్రాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు.ఇందిరమ్మ కమిటీ ప్రతిపాదించిన గృహాల అర్హుల జాబితాను గెజిటెడ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రక్రియలో మండల అభివృద్ధి అధికారులు సమన్వయ బాధ్యతలు చేపట్టి,తమ పరిధిలోని గెజిటెడ్ అధికారులకు గృహాల ధృవీకరణ బాధ్యతలను కేటాయించాలని,ధృవీకరణ ప్రక్రియను పారదర్శకంగా,వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ నరేందర్,జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వర్,సంబంధిత అధికారులు,సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,తదితరులు,పాల్గొన్నారు.

# వాసు దేవా శర్మ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### - జిల్లా ధూప దీప అర్చకుల డిమాండ్



గొల్లపల్లి జూలై 09 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి జగిత్యాల జిల్లా ధూపదీప నైవేద్య అర్చకుల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సమాఖ్య నాయకులు మాట్లాడుతూ, ధూప దీప నైవేద్య రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసి నాయకుడు గంగు ఉపేంద్రశర్మ ఖమ్మంలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి సామాజిక మాధ్యమాల్లో అర్చకులకు తప్పుడు సమాచారం చేరవేస్తున్న వాసుదేవ శర్మ తన చర్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో రథయాత్రలు, చైతన్యయాత్రలు, హోమాల పేరుతో అర్చకులను తప్పుదోవ పట్టించి మోసం చేశారని విమర్శించారు. ఇకనైనా అలాంటి చర్యలను విరమించి, ధూపదీప నైవేద్య అర్చకుల సంక్షేమానికి ఉపయోగపడే కార్యక్రమాలపై దృష్టి సారించాలని కోరారు.

ధూపదీప నైవేద్య అర్చకులు ఐకమత్యంతో ముందుకు సాగితే తమ సమస్యలకు పరిష్కారం సాధించుకోవచ్చని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నాగరాజు మహేంద్రాచార్య, మాజీ అర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు సభ్యుడు జక్కాపురం నారాయణస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు తిరునహరి సత్యనారాయణాచార్యులు, గొల్లపల్లి మండల అధ్యక్షుడు కూర్మాచలం సత్యనారాయణాచార్యులు, అర్చకులు గోవర్ధన్ అనిల్, గణేష్ శర్మ, అనుపురం శ్రీనివాస్ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో దారుణం..

### భర్తను హత్య చేసిన భార్య - మెట్‌పల్లి డీఎస్పీ రాములు వెల్లడి

### రోకలిబండతో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసుల నిర్ధారణ

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 9 (ప్రజాకలం) కోరుట్ల పట్టణంలోని అల్లమయ్యగుట్టలో జరిగిన హత్య కేసులో మృతుడు ఇప్ప కాశీరాం (35) భార్య రజినిని కోరుట్ల పోలీసులు అరెస్టు చేశారు. కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెట్‌పల్లి డీఎస్పీ రాములు కేసు వివరాలను వెల్లడించారు. డీఎస్పీ కథనం ప్రకారం కాశీరాంకు రజినితో 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయని, మద్యం సేవించి ఇంటికి వచ్చిన కాశీరాం భార్యను, పిల్లలను వేధించేవాడని విచారణలో తేలిందన్నారు. దాదాపు 20 రోజుల క్రితమే రజిని భర్తపై కర్రతో దాడి చేయగా, స్థానికులు అడ్డుకుని కాశీరాంను ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడినట్లు తెలిపారు. అప్పటి నుంచే భర్తను హత్య చేయాలనే ఆలోచనతో రజిని ఉన్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. జూలై 8న కుటుంబ సభ్యులతో కలిసి చెట్ల పండుగకు వెళ్లిన కాశీరాం, సాయంత్రం ఇంటికి వచ్చి అనంతరం మద్యం సేవించి తిరిగి ఇంటికి చేరుకున్నాడు. ముందుగానే పిల్లలను తన తల్లి ఇంటికి పంపిన రజిని, రాత్రి సుమారు 11:45 గంటలకు ఉద్దేశపూర్వకంగా గొడవపడి ఇంట్లో ఉన్న రోకలిబండతో కాశీరాం తలపై, శరీరంలోని ఇతర భాగాలపై బలంగా దాడి




చేసినట్లు డీఎస్పీ తెలిపారు. తీవ్ర రక్తస్రావంతో కాశీరాం అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు.

ఘటన అనంతరం రజిని ఇంటి నుంచి పారిపోయి అయ్యప్పస్వామి ఆలయం వెనుక బంధువుల వద్ద తలదాచుకుందన్నారు. స్థానికుల సమాచారంతో సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ చిరంజీవి తమ సిబ్బందితో కలిసి నిందితురాలిని అదుపులోకి తీసుకుని, హత్యకు ఉపయోగించిన రోకలిబండను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సాంకేతిక ఆధారాలను వినియోగించి కేసును త్వరితగతిన ఛేదించి నిందితురాలిని అరెస్టు చేసిన సీఐ, ఎస్ఐ, పోలీసు సిబ్బందిని డీఎస్పీ రాములు అభినందించారు. ఇదిలా ఉండగా గతంలో జరిగిన దాడి ఘటన తరువాత కూడా కుటుంబ విభేదాలు కొనసాగడంతో పథకం ప్రకారం రోకలిబండతో దాడి చేసి భర్తను భార్య రజినీ హత్య చేసినట్లు కేసు దర్యాప్తు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు.

# గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చైర్మన్ సారంగపాణి

### -మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజుతో కలిసి భేటీ.

### -వర్ధన్నపేట అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు.

జూలై 9 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట వరంగల్ నగరానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాను రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజుతో కలిసి వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు కల్పిస్తున్న మౌలిక వసతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును చైర్మన్ సారంగపాణి సంక్షిప్తంగా వివరించారు. ప్రజా సంక్షేమం, పట్టణాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా కొనసాగాలని గవర్నర్ ఆకాంక్షించినట్లు నాయకులు తెలిపారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### మామునూర్ 4వ బెటాలియన్‌లో

# ఉచిత మెగా వైద్య శిబిరం



హనుమకొండ జులై 9 ప్రజా కలం ప్రతినిధి మామునూర్ 4వ బెటాలియన్ ఆవరణలో అంజలి కిడ్నీ కేర్ డా.అనిల్స్ హార్ట్ కేర్,దక్ష సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా 4వ బెటాలియన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి హాజరై డాక్టర్స్ తో కలిసి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అంజలి కిడ్నీ కేర్ సెంటర్ డాక్టర్స్ డా.నరేష్-జీర్ణాశయ వ్యాధుల నిపుణులు (గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్),డా.గీతాంజలి - మూత్రపిండ ఒ మూత్రనాళ నిపుణురాలు (యూరాలజిస్ట్),

డా.అనిల్స్ హార్ట్ కేర్ డాక్టర్ డా.అనిల్ బన్ను - గుండె వ్యాధుల నిపుణుడు (కార్డియాలజిస్ట్),దక్ష సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ డాక్టర్ డా.నరేష్ గుర్రపు గ్యాస్ట్రోఎంటరాలజీ ఒ ఎండోస్కోపీ నిపుణుడు,ఆంపత్ కంపెనీ రీజినల్ బిజినెస్ మేనేజర్ పోతరవేన నాగరాజు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. బెటాలియన్ అధికారులు,సిబ్బంది వారి కుటుంబ సభ్యులు,పరిసర ప్రాంత ప్రజలు ఈ వైద్య శిబిరంలో ఉచితంగా గుండె, లివర్,కిడ్నీ,రక్త పరీక్షలు చేయించుకొని డాక్టర్ల ఆరోగ్య సలహాలు,సూచనలు తీసుకున్నారు. నిపుణులైన వైద్యులు

ఉచితంగా 182 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సదావకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు అందరు సద్వినియోగం చేసుకున్నారు. నగదు రహితంగా ఆరోగ్య భద్రత స్కీం ద్వారా ఉచితంగా వైద్య సేవలు చేస్తామని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి అసిస్టెంట్ కమాండెంట్స్ కె.బాలయ్య, ఈ.వీరన్న,జె.రాజేందర్,అధికారులు, బెటాలియన్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డా.అరుణ్,బెటాలియన్ మెడికల్ సిబ్బంది రమేష్,సురేష్ పాల్గొన్నారు.

### ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్‌లు,

# కార్యదర్శులకు ఓరియెంటేషన్

### -వర్ధన్నపేటలో 16వ ఆర్థిక సంఘం నిధులు, జీపీ-శాప్, పారదర్శక పాలనపై అవగాహన

### -ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులు హాజరు

జూలై 9 ప్రజాకలం ప్రతినిధి:( వరంగల్/ వర్ధన్నపేట)వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి మండలాల పరిధిలోని 18 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల కోసం శుక్రవారం ఉదయం 9 గంటలకు వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటరమణ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, నిధుల వినియోగ నిబంధనలు, పారదర్శకత, జవాబుదారీతనం, గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీ-శాప్) తయారీ విధానం, వి.బి.జి. రామ్-జి చట్టంపై సర్పంచ్‌లు, కార్యదర్శులకు సమగ్ర అవగాహన కల్పించనున్నారు. ఈ ఓరియెంటేషన్‌కు వర్ధన్నపేట శాసనసభ్యుడు, జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరుకానున్నారు. కార్యక్రమం అత్యంత ప్రాధాన్యమైనదని, 3 మండలాల పంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా సమయానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

# వర్ధన్నపేటలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

### 10వ డివిజన్‌లో స్వయంగా పర్యవేక్షించిన చైర్మన్ సారంగపాణి

### పట్టణ సుందరీకరణకు వేగం - ప్రజల ప్రశంసలు అందుకుంటున్న మున్సిపల్ చైర్మన్

### సొంత హిటాచీతో గతంలోనూ అభివృద్ధి పనులు - సేవా దృక్పథానికి నిదర్శనమంటున్న స్థానికులు



జులై 9, ప్రజాకలం ప్రతినిధి (వరంగల్/వర్ధన్నపేట):

వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తూ మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి పట్టణ అభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం తీసుకొచ్చారు. గురువారం పట్టణంలోని 10వ డివిజన్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టించి, కట్టుకాలువల్లో పేరుకుపోయిన మురుగు, చెత్తను తొలగించే పనులను స్వయంగా పర్యవేక్షించారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అభివృద్ధి రూపంలో చాటిచెప్పాలనే సంకల్పంతో చైర్మన్ సారంగపాణి పనిచేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ కాలంలోనే పట్టణ సుందరీకరణ, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల మన్ననలు పొందుతున్నారని అభిప్రాయపడుతున్నారు. గతంలోనూ పట్టణ సమీపంలోని చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ఎమ్మెల్యే ఆదేశానుసారం తన సొంత హిటాచీ యంత్రాన్ని వినియోగించి, పూడిక తొలగింపు పనులు చేయించడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచిందని స్థానికులు గుర్తు చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొంటున్నారు. ప్రస్తుతం వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగునీరు నిల్వ కాకుండా కట్టుకాలువలను శుభ్రం చేయించడం, దోమల వ్యాప్తిని అరికట్టే చర్యలు చేపట్టడం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంపై మున్సిపల్ యంత్రాంగానికి చైర్మన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. పట్టణంలోని అన్ని డివిజన్లలో ఇదే తరహాలో పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగించి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని చైర్మన్ పాలకుర్తి సారంగపాణి తెలిపారు. అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజాసేవే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# సోన్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




నిర్మల్ జూలై 09 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) నిర్మల్ జిల్లా సోన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, గురువారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా పోలీసు సిబ్బంది నిర్వహించిన పరేడ్‌ను ఎస్పీ పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. తదుపరి పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసు ఫైళ్లు, స్టేషన్ రిజిస్టర్లు, మాల్ఖానా, ఆయుధాగారం, లాకప్, సీసీటీఎన్ఎస్ నిర్వహణ, ఇతర పరిపాలనా అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్టేషన్ రైటర్లు, సీసీటీఎన్ఎస్ సిబ్బంది పనితీరును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందిస్తూ, రికార్డులను క్రమబద్ధంగా నిర్వహిస్తున్న తీరుపై ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ వార్షిక తనిఖీలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, తో పాటు, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్,సోన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఎస్సైలు గోపి,హనుమాన్లు, శ్రావణి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు..

# రెసిడెన్షియల్ స్కూల్ టీచర్స్ కి హెల్త్ కార్డ్స్ ఇప్పిస్తా - ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

( వరంగల్/ పర్వతగిరి) జూలై 09, ప్రజాకలం ప్రతినిధి

పర్వతగిరి మండలంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను గురువారం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సందర్శించగా, గత నెలలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల సమయపాలన మార్పు చేయించినందుకు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయుల అందరికీ హెల్త్ కార్డులు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని అదేవిధంగా 010 ద్వారా ఉపాధ్యాయుల వేతనాలు అందించే విధంగా కృషి చేస్తానని, త్వరలోనే ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ టైం టేబుల్ కూడా మార్పు చేయిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా పిఆర్టియు ప్రెసిడెంట్ ఈదునూరి రవీందర్ రెడ్డి, ప్రధాన



కార్యదర్శి నకిరెడ్డి మహేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మండల తిరుపతిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొనుగోటి అశోక్ రావు, ధీకొండ నరసింహ రావు, మండల అధ్యక్షులు భూక్య రాములు, ప్రధాన కార్యదర్శి మేడిది నాగేశ్వరరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కటకం రఘు, నెక్కొండ మండల మాజీ ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు జలందర్ హాజరైనారు.

# ఎస్. ఐ. ఆర్. ప్రక్రియ లో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలి

### - బోగస్ ఓట్ల తొలగింపుకు ఇదే మంచి అవకాశం

### - ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

నిర్మల్ జూలై 09 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ఎస్ఆర్ఐ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై గ్రామాల వారిగా అందరి ఓట్లు నమోదు చేయించాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. గురువారం భైంసా పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో సర్ ప్రక్రియపై బిజెపి నాయకులు కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విదేశీయులు దేశంలో చొరబడకుండా, ఉండటానికి సర్ ఎంతోగానో దోహదం చేస్తుందని భోగస్ ఓట్ల తొలగింపుకు ఇది మంచి అవకాశం అన్నారు. ఎన్నికల కమిషన్ చేపడుతున్న ఎస్. ఐ. ఆర్. లో గ్రామాల వారిగా బిఎల్వోలకు బిజెపి బిఎల్ఏ లు సహకరించాలన్నారు. భైంసా తో పాటు కుబీర్, ముధోల్, తానుర్, బాసర మండల కేంద్రంల్లో పెద్ద మొత్తంలో భోగస్ ఓట్లు ఉన్నాయని ఎస్. ఐ. ఆర్. తో అంతా తేటతెల్లమవుతుందన్నారు. ఏవైనా అనుమానాలు ఉంటే, అధికారులను సంప్రదించాలని, అర్హులైన వారి ఓటు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత బిజెపి నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్ మాట్లాడుతూ సర్ నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని, సర్ తో పశ్చిమ బెంగాల్ లో 90 లక్షల బోగస్ ఓట్లు తొలగించబడ్డ విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం పెద్ద మొత్తంలో బోగస్ ఓట్లు ఉన్నాయని, దేశం కోసం ధర్మం కోసం, నాయకులు కార్యకర్తలు అంతా కంకణ బద్దులై సర్ కు సహకరించాల్సిందిగా సూచించారు.. కార్యక్రమంలో బిజెపి ఎస్. ఐ. ఆర్. జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి, ముధోల్ నియోజకవర్గ బిజెపి సర్ ఇంచార్జ్ పైడి పల్లి గంగాధర్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్, ఏనుపోతుల మల్లేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము, బిజెపి మండలాల అధ్యక్షులు, సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో 100% ఓటర్ల నమోదుకు అవగాహన కల్పించాలి: కలెక్టర్ భవేష్ మిశ్రా

తానూర్, జులై 9(ప్రజా కలం): గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా విస్తృత అవగాహన కల్పించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం తానూర్ మండలంలోని సింగన్‌గావ్ గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న 'ఎస్.ఐ.ఆర్' సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామాల్లో 100 శాతం ఓటర్ల నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ మహేందర్ నాథ్, ఎంపీడీఓ శ్రీధర్ తదితరులు ఉన్నారు.



# ఎస్ఐఆర్ ఫారముల ఆన్ లైన్ వెంట వెంటనే పూర్తి చేయాలి:



### - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జూలై 09 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం బాసర, తానూర్, కుబీర్, మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ముందుగా బాసర గ్రామపంచాయితీ ఆవరణలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పరిశీలించారు. గడువులోగా ఎస్ఐఆర్ ఫారముల స్వీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ఫారంలను పూరించుటలో ఓటర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటివరకు పూర్తయిన ఎస్ఐఆర్ ఫారముల డిజిటలీకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓ లు క్షేత్రస్థాయిలో ఓటర్లకు ఎస్ఐఆర్ విషయంలో సహాయం చేయాలన్నారు. సూపర్వైజర్లు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం తానూరు మండలం సింగన్ గావ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. మొత్తం పంపిణీ చేసిన ఫారములు, ఇప్పటివరకు, తిరిగి తీసుకున్న ఫారములు, పూర్తి చేసిన డిజిటలైజేషన్ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కుబీర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఎస్ఐఆర్ ఫారములు నింపుటలో ఓటర్లకు సహాయం చేయాలని బిఎల్ఓ లకు అధికారులకు సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన డిజిటలైజేషన్ ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గడువులోగా ప్రక్రియను మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. యాప్ లో వివరాలను పరిశీలించారు. సమీపంలోని ఓటర్ ఇంటికి వెళ్లి, వారు ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేశారో లేదో అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలలో తహసిల్దార్లు పవన్ చంద్ర, మహేంద్రనాథ్, శ్రీదేవి, ఎంపీడీఓ శ్రీనివాస్, సర్పంచ్ లు వెంకటేష్ గౌడ్, అన్నపూర్ణ, సాయినాథ్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు

# సమన్వయంతో పనిచేయాలి



## - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జులై 09:గ్రామాలు సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని, గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఒక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అభినందనలు తెలియజేసిన కలెక్టర్, ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని అన్నారు. గ్రామానికి సంబంధించిన ప్రతి సంక్షేమ పథకం, అభివృద్ధి కార్యక్రమం, నిధులు, పనుల పురోగతి, ప్రభుత్వ మార్గదర్శకాలపై సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు.

ప్రజలు అడిగే ప్రతి ప్రశ్నకు స్పష్టమైన సమాధానం చెప్పగలిగే స్థాయిలో సర్పంచులు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మంజూరైన పనులు, అందిన నిధులు, పూర్తయిన పనులు, పెండింగ్ పనులు, చెల్లింపుల వివరాలు వంటి సమగ్ర సమాచారాన్ని ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. ఇందుకోసం రూపొందించిన ప్రొఫార్మాలను పంచాయతీ కార్యదర్శులు పూర్తి చేసి వారం రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించారు. అనంతరం ఈ వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేయబడతాయని, భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి పురోగతిని సులభంగా సమీక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు.

కొత్తగా వచ్చిన వి.బి.జి రామ్ – జి చట్టంపై, కొత్త విధానాలు, పనుల ఎంపిక, వేతనాల చెల్లింపులు, పరిహారం, ఇతర నిబంధనలపై శిక్షణలో సమగ్రంగా వివరిస్తున్నందున ప్రతి ఒక్కరూ శ్రద్ధగా వినాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామసభలు, వార్డు సభల ద్వారా ప్రజలకు వివరించి సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.గ్రామాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. వర్షాకాలంలో చెత్త నిర్వహణ సక్రమంగా లేకపోతే డెంగ్యూ, డయేరియా, వైరల్ జ్వరాలు వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో ఘన వ్యర్థాల నిర్వహణ, చెత్త వేరు చేయడం, డ్రైనేజీల పరిశుభ్రత, తాగునీటి వనరుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు,ప్రీ-ప్రైమరీ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, వ్యవసాయ సేవలు తదితర అంశాలపై సర్పంచులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. చిన్నారుల విద్య, పోషకాహారం, గ్రామ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులతో సమన్వయంగా పనిచేసి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా పనిచేయాలని చెప్పారు.

గ్రామాల్లో వీధి దీపాలు, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, తాగునీరు, ఉపాధి హామీ పనులు, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం తదితర అంశాలపై శిక్షణలో విడివిడిగా నిపుణులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. శిక్షణను కేవలం కార్యక్రమంగా కాకుండా గ్రామాభివృద్ధికి మార్గదర్శకంగా భావించి ప్రతి అంశాన్ని గ్రామాల్లో అమలు చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.శిక్షణ కార్యక్రమంలో భూత్పూర్, కౌకుంట్ల, హన్వాడ, మిడ్జిల్, నవాపేట్, బాలానగర్, మూసాపేట్, మహబూబ్ నగర్ 8 మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎం.పి.ఓ లు, ఎం.పి.డి.ఓ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, జెడ్.పి సి.ఈ.ఓ ఇన్చార్జి డి.పి.ఓ వెంకట్ రెడ్డి, డి .ఆర్.డి.ఓ నరసింహులు, మిషన్ భగీరథ ఇంట్రా ఈ.ఈ జయ బాయి ఇతర సంబంధిత అధికారులు, సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల మధ్య బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జులై 09:

మహబూబ్‌నగర్ మండల పరిధిలోని అడవి వెంకటాపురం గ్రామంలో భక్తిశ్రద్ధల మధ్య బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికిన అనంతరం ఆయన గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామదేవతలు, కులదేవతలు గ్రామ ప్రజలందరినీ కాపాడుతూ సుఖశాంతులు, ఐశ్వర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలు ఐకమత్యంతో ముందుకు సాగుతూ అభివృద్ధి పథంలో కొనసాగాలని సూచించారు. అలాగే ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రతి వర్గానికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని వివరించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామంలోని శివ ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు వేద పండితులు ఆశీర్వాదం



అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ గుట్ట పైన వెలసిన స్వయంభూ వినాయక స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నాయకులు వెంకటాపురం శ్రీనివాస్ యాదవ్, గ్రమ సర్పంచ్ నారాయణ ఉప సర్పంచ్ గోపాల్, సుధాకర్ రెడ్డి , మన్యంకొండ దేవస్థానం కమిటీ సభ్యులు అలివేల, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం మైదానంలో నూతన ఐరన్ షెడ్‌ను

# ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జులై 09:

మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ మైదానంలో నూతనంగా నిర్మించిన ఐరన్ షెడ్‌ను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి. జానకి, సమక్షంలో ప్రారంభించారు.ఈ ఐరన్ షెడ్ నిర్మాణానికి గతంలో విధులు నిర్వహించిన జిల్లా కలెక్టర్ చొరవతో డీఎంఎఫ్‌టీ (ఐవీఖీ) నిధుల నుండి మంజూరు చేయడం జరిగిందని, ఆ నిధులతో ఈ నిర్మాణం పూర్తయి నేడు ప్రజలకు, పోలీసు శాఖకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి , సమర్థవంతమైన పరిపాలనలో అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారంతో పనిచేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. జిల్లా యంత్రాంగంలోని వివిధ శాఖల మధ్య సమన్వయం, సహకారం ఉండటం వల్ల పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని పేర్కొన్నారు. పోలీసు శాఖ ప్రజా భద్రత కోసం నిరంతరం సేవలందిస్తోందని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు.

అనంతరం జిల్లా ఎస్పీ డి.జానకి, మాట్లాడుతూ, పోలీసు శాఖ అవసరాలను గుర్తించి డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా మంజూరు చేసి ఐరన్ షెడ్ నిర్మాణానికి సహకరించిన జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, యూనిట్ల నుండి సిబ్బంది తరచూ అధికారిక విధుల నిమిత్తం వస్తుంటారని, వారు వేచి ఉండే సమయంలో ఎండ, వర్షం వంటి ఇబ్బందులు లేకుండా ఈ ఐరన్ షెడ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే పోలీసు పరేడ్‌లు, సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఇతర అధికారిక కార్యక్రమాల నిర్వహణకు కూడా ఈ షెడ్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వర్టికల్ డీఎస్పీ బాలాజీ, ఆర్‌ఐలు కృష్ణయ్య, నాగేష్, అశోక్ కుమార్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తాడిచర్ల కోల్ బ్లాక్-2 సింగరేణికి కేటాయించినందుకు పాలాభిషేకం

## బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహనరావు - మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్

మల్హర్, జూలై 9 ప్రజాకలం ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల కోల్ బ్లాక్-2 ను సింగరేణికి కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని బీజేపీ నాయకులు అన్నారు. గురువారం మలహర్ రావు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్, అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు ఆధ్వర్యంలో తాడిచెర్ల కోల్ బ్లాక్ 02 ను తాడిచెర్ల సింగరేణి కి కేటాయింపు పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి ఈ కేటాయింపు కోసం విశేషంగా కృషి చేసిన చంద్రుపట్ల సునీల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కోల్ బ్లాక్ ద్వారా తాడిచర్ల, పెద్దతుండ్ల, మల్లారం గ్రామాలకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థికంగా లబ్ది చేకూరుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర సమ్మయ్య, ఎన్కె నిషాన్, లింగన్నపేట అశోక్, గిట్ల శ్రీనివాస్ రెడ్డి, అజ్మీరా అక్కిరాం నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యానగర్ రోడ్డు మీదనే నిర్మాణ మెటీరియల్..!

## - ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే బాధ్యత ఎవరిది..?





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: జూలై 9 : (ప్రజా కలం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపైనే నిర్మాణ సామగ్రి నిల్వ చేయడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది.నిత్యం వాహనాలు, పాదచారులతో రద్దీగా ఉండే ప్రధాన రహదారి పక్కనే ఓ వ్యాపారి తన బిల్డింగ్ నిర్మాణం కోసం ఇసుక,కంకర కుప్పలు పోయడం వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయి.గత కొద్ది రోజులుగా ఈ తీరు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

**నిబంధనల ఉల్లంఘన...**ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోడ్లపై ఎలాంటి నిర్మాణ సామగ్రిని నిల్వ చేయకూడదు.ఉల్లంఘిస్తే సామగ్రి తొలగింపుతో పాటు నిర్మాణదారుడికి భారీ జరిమానా విధించే అవకాశం ఉంది.అయినప్పటికీ నిర్మాణదారుడు ఏమాత్రం భయం లేకుండా రోడ్డుపై మెటీరియల్ వేసి పనులు చేస్తుండడం పలువురి ఆగ్రహానికి కారణమైంది.

**హెచ్చరిక బోర్డులు లేవు**

ఇరుకైన రోడ్డుపై ఇసుక,కంకర కుప్పలు ఉండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంది.కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు.

**అధికారులు ఏం చేస్తున్నారు?**

దర్జాగా రోడ్డుపై మెటీరియల్ వేస్తుంటే అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారా? ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత తీసుకుంటారు?" అని సామాజిక కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.ఉన్నవాడికి ఒక న్యాయం,లేనివాడికి ఒక న్యాయమా అని ప్రజలు మండిపడుతున్నారు.ఈ సమస్యపై స్థానిక అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై ఉన్న నిర్మాణ సామగ్రిని తొలగించి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఏదైనా ప్రమాదం జరిగితే అధికారులతో పాటు నిర్మాణదారుడే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# గుడుంబా తయారీదారులపై ఉక్కుపాదం

## ప్రభుత్వ పథకాలు రద్దవుతాయని కాటారం డీఎస్పీ సూర్యనారాయణ హెచ్చరిక

## అడ్వాలపల్లిలో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్... 800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

మల్హర్, జూలై 9 ప్రజాకలం ప్రతినిధి

భూపాలపల్లి జిల్లా ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అడ్వాలపల్లి గ్రామంలో గురువారం ఉదయం పోలీసులు భారీ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో, కాటారం సీఐ నాగార్జున రావు, కొయ్యూరు ఎస్సై మహేందర్ కుమార్, కాటారం ఎస్సై శ్రీనివాస్ మరియు సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ సూర్యనారాయణ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. అడ్వాలపల్లి గ్రామంలో గుడుంబా తయారీదారులు అధికంగా ఉన్నట్లు గుర్తించామని, వారిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబా వ్యాపారం మానుకోని పక్షంలో, వారికి ప్రభుత్వ పరంగా అందే అన్ని రకాల సంక్షేమ పథకాలను రద్దు చేసేలా ఉన్నతాధికారులకు నివేదిస్తామని స్పష్టం చేశారు.అనంతరం కాటారం సీఐ నాగార్జున రావు మాట్లాడుతూ.. ప్రజలంతా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని



సూచించారు. మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులను కోరారు.

**38 లీటర్ల గుడుంబా స్వాధీనం – ముగ్గురిపై కేసు నమోదు:**

ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు పలువురి నుంచి 38 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 800 లీటర్ల పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. గుడుంబా తయారు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# టిపిటిఎఫ్ దంతాలపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

## అశాస్త్రీయమైన సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలి

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ డిమాండ్



మరిపెడ ప్రజాకలం న్యూస్ జూలై9 తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ దంతాలపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దంతాలపల్లి మండలంలోని అన్ని పాఠశాల సందర్శిస్తూ ఉపాధ్యాయు ల సమస్యల సేకరణ, ప్రభుత్వ పాఠశాలల సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమం దంతాలపల్లి మండల శాఖ అధ్యక్షులు తాలూరి రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ తరగతి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించవలసి ఉండగా అశాస్త్రీయమైన జి.ఓ. 25 అమలు చేయాలని పాఠశాల విద్యా సంచాలకులు జిల్లా కలెక్టర్లను ఆదేశించడాన్ని టిపిటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు అదే విధంగా 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైన విషయం.

ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులుండే విధంగా, 40 మంది వరకు ఇద్దరు, 60 మంది వరకు ముగ్గురు, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని చొప్పున కేటాయించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాల కు ప్రధానోపాయుడిని నియమించి ఉపాధ్యాయులను భోదనేతర పనుల నుండి మినహాయించారని టి పి టి ఎఫ్ కోరుతుంది. లినేటి సామాజిక పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని ఉన్నత పాఠశాలలో ప్రతి 25 మంది విద్యార్థులకు ఒక సెక్షన్‌గా పరిగణించి ప్రభుత్వ ఉత్తర్వులు 25 ను సవరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు బుధిబండగా మారిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, ఈ హెచ్ ఎస్ విధివిధానాలను వెంటనే వెలువరించాలని, ఆశ్రమ, గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాలూరు రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు, సురేంద్ర గుప్తా, మాదాసు రాములు, పరంకుశ చారి, కొంపెల్లి రామయ్య, రుద్రమరాజు, యాకన్న పాల్గొన్నారు

# ఉన్నత చదువులతో రాణించాలి

## విద్యార్థికి సూచించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ - కులాంతర వివాహం చేసుకున్న జంటకు ప్రోత్సాహకం

ప్రజా కలం జులై 9 (గద్వాల ప్రతినిధి) అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, విద్యార్థులకు సైతం సహకారం అందిస్తున్నందున ఉన్నత చదువులు అభ్యసించి రాణించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం వావిలాల గ్రామానికి చెందిన విద్యార్థి లెవిన్ కుమార్ కు గురువారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ఎస్సీ అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్నత చదువులకు సహాయంగా ల్యాప్టాప్ ను అందజేశారు. అలాగే ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామానికి చెందిన రమేష్ సురేఖ దంపతులు కులాంతర వివాహం చేసుకోవడంతో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రోత్సాహకంగా రూ.2.50 లక్షల విలువైన ఎఫ్ డి(ఫిక్స్



డిపాజిట్) పత్రాన్ని కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుషిత, ఏఎస్వోడబ్ల్యూఓ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### జక్కేపల్లి ఎస్సీ కాలనీలో ముత్యాలమ్మ తల్లి
## ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



పాలేరు, జూలై 09( ప్రజా కలం న్యూస్ ) కూసుమంచి మండల పరిధిలోని జక్కేపల్లి ఎస్సీ కాలనీ గ్రామంలో గురువారం ఉదయం 9:45 గంటలకు గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్ఛారణలు, భజంత్రీల మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, సొసైటీ చైర్మన్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉపసర్పంచ్, మాజీ సీడీసీ చైర్మన్, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆజాద్ ఇంజినీరింగ్ లిమిటెడ్‌లో ప్రమాదవశాత్తు యువ కార్మికుడు మృతి

గజ్వేల్ నియోజకవర్గం: 09 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం ఆర్ఎన్ఆర్ కాలనీ ఇండస్ట్రియల్ పార్క్‌లోని ఆజాద్ ఇంజినీరింగ్ లిమిటెడ్‌లో గురువారం జరిగిన ప్రమాదంలో ఓ యువ టెక్నీషియన్ మృతి చెందాడు.మృతుడు పిల్లి పవన్ కళ్యాణ్ (25), గుంటూరు జిల్లా గుంటూరు పట్టణంలోని శారదా కాలనీకి చెందిన రాజు కుమారుడు. ఆయనకు ఇంకా వివాహం కాలేదు. గత రెండేళ్లుగా ఆజాద్ ఇంజినీరింగ్ లిమిటెడ్‌లో టెక్నీషియన్‌గా పనిచేస్తూ కంపెనీ హాస్టల్‌లో నివాసం ఉంటున్నారు. కంపెనీలో నిర్మాణంలో ఉన్న షాప్-5 వద్ద డీసీఎం వాహనం నుంచి సుమారు ఒక టన్ను బరువున్న యూపీఎస్ సిస్టమ్‌ను ఫోర్క్‌లిఫ్ట్ సహాయంతో అన్‌లోడ్ చేస్తున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. యూపీఎస్ సిస్టమ్ ఒక్కసారిగా జారిపడగా,అక్కడ ఉన్న ఇతర కార్మికులు అప్రమత్తమై దూరంగా వెళ్లిపోయారు.అయితే జారిపడుతున్న యూపీఎస్‌ను ఆపేందుకు పవన్ కళ్యాణ్ ప్రయత్నించగా,భారీ బరువు కారణంగా అది ఆయనపై పడింది. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు.సహచర కార్మికులు వెంటనే పవన్ కళ్యాణ్‌ను ఆర్‌వీఎం ఆస్పత్రికి తరలించగా,పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడి బంధువు పిల్లి శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది.ఈ ఘటనతో కంపెనీ ప్రాంగణంలో విషాదఛాయలు అలుముకోగా,సహచర ఉద్యోగులు పవన్ కళ్యాణ్ మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్: విరుపాక శ్రీనివాస్ రెడ్డి.

గజ్వేల్ నియోజకవర్గం:09 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందని మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాక మండలంలోని మర్పడగ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఆయన లాంఛనంగా ప్రారంభించి గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణాలను వేగవంతం చేసి,లబ్ధిదారులు త్వరగా ఇళ్లలోకి ప్రవేశించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇందిరమ్మ గృహాలు కేవలం ఇళ్లు మాత్రమే కాకుండా పేద కుటుంబాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని, ప్రతి కుటుంబం గౌరవంగా జీవించే అవకాశం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,మండల పార్టీ అధ్యక్షుడు,జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, తిమ్మారెడ్డిపల్లి,వెలికట్టే గ్రామాల సర్పంచ్‌లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్, గ్రామ సీనియర్ నాయకులు,ఎంపీడీవో భూమిరెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం గృహ యజమానులను అభినందించి,వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: జూలై 9: (ప్రజా కలం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పడమటి నర్సాపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌బుక్ పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ హాజరై విద్యార్థులకు నోట్‌బుక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కట్ట సతీష్ మాట్లాడుతూ, "సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా మొత్తం ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. విద్యార్థులకు చదువులో ఎలాంటి ఇబ్బంది రాకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టాం అని పేర్కొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలలే బెస్ట్...** రాష్ట్రీయ లోక్ దళ్ స్టూడెంట్ వింగ్ జిల్లా అధ్యక్షులు పృథ్వీనాయక్ మాట్లాడుతూ, ఇటీవల పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లను కూడా పంపిణీ చేసినట్లు తెలిపారు. "ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోంది.తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వెంట పడకుండా ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలి"అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ లోక్ దళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూడ్ వీరన్న, స్టూడెంట్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర కళ్యాణ్ నాయక్,చండ్రుగొండ మండల అధ్యక్షులు పసుపులేటి వీరప్రసాద్, ఎంపీ కంటెస్టెడ్ అభ్యర్థి లకావత్ నాగేశ్వరావు, జూలూరుపాడు మండల ఎంఈఓ జుంకీలాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ అంజనేయ స్వామి ధ్వజస్తంభం, బొడ్రాయి,విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న హనుమంతు నాయుడు



ప్రజా కలం జులై 8 ( గద్వాల ప్రతినిధి)

జోగులాంబ గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం నేతివోనిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ అంజనేయ స్వామి, శివ పార్వతి,గణపతి, నందీశ్వర, నవగ్రహ,నాగదేవత,బొడ్రాయి, ధ్వజస్తంభం మరియు వాల్మీకి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు హాజరై,కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వార్ల ఆశీస్సులను పొందారు. అనంతరం బాసు హనుమంతు నాయుడు ని గ్రామ సర్పంచు,నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతక ముందు గ్రామ సర్పంచు,నాయకులు,గ్రామస్తులు బాసు హనుమంతు నాయుడుని డోలు మేళాలతో బాణాసంచ కాలుస్తూ,పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామంలో దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్పుతోందని పేర్కొన్నారు.... గ్రామంలో ధ్వజస్తంభం, బొడ్రాయి,విగ్రహ ప్రతిష్ట చేసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు.స్వామివార్ల ఆశీస్సులతో నియోజకవర్గ మరియు గ్రామ ప్రజలు,రైతులు ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు పద్మ వెంకటేష్ నాయక్, శేఖర్ నాయుడు,అవని శ్రీ,మోనేష్,జనార్దన్, హనుమంతు, వెంకటేష్ నాయుడు,ఇద్దంగోవిందు, జయరాములు, నాగేంద్ర,గంజిపేట అరవింద్,చిన్న,రజిని బాబు,పెద్ద ఈరన్న, తిమ్మప్ప,నరసింహులు, అశోక్, పరమేష్, మహేష్, ఆంజనేయులు,చిన్న తిమ్మప్ప, హరికృష్ణ,రమేష్,నాగరాజు,పరశురాముడు, లక్ష్మణ, మల్లికార్జున్, మహేందర్, నరేష్,రవి, వీరేష్, భాస్కర్,నరసింహులు, గోవిందు,మరియు పార్టీ నాయకులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా వద్దిరాజు రవిచంద్ర

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: జూలై 9: (ప్రజా కలం న్యూస్)

రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా నియమిస్తూ పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.బస్టాండ్ సెంటర్ లో టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన వేడుకలకు చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు,మాజీ సర్పంచులు,మండల పార్టీ నాయకులు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి ఎంపీ వద్దిరాజు రవిచంద్రపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా బాదావత్ శాంతి మాట్లాడుతూ పార్టీ విధేయతకు, కష్టపడి పనిచేసే నాయకత్వానికి కేసీఆర్ మరోసారి పెద్దపీట వేశారని అన్నారు.ఎంపీ రవిచంద్ర అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ పటిష్టత కోసం పనిచేస్తున్నారని, కష్టకాలంలో ఢిల్లీలో పార్లమెంట్ లోపల,బయట బీఆర్ఎస్ గళాన్ని వినిపిస్తున్నారని కొనియాడారు.రాబోయే రోజుల్లో రవిచంద్రకు మరిన్ని ఉన్నత పదవులు లభించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు సంకు బాపన అనుదీప్,జిల్లా నాయకులు బొమ్మిడి రమాకాంత్,పెయింటర్ రాజేష్,ముత్యాల రాజేష్, బొమ్మిడి శ్రీకాంత్, వేమునూరు శివ, జగడం కిరణ్,సర్పంచులు రతన్ నాయక్, బలరాం నాయక్, ముద్దంగుల మహేష్,రాజేష్, సచిన్,పూర్ణా నాయక్,కరాటే శ్రీనివాస్,టీబీజీకేఎస్ నాయకుడు కాజా పాషా, మిట్టపల్లి కిరణ్,గట్టు వేణుగోపాల్,విశాల్ కిరణ్, బొమ్మల శ్రీనివాస్, ఈమునూరి సాయి, ఈమునూరి ఉదయ్,బాలి ప్రవీణ్, కుసుమ హిమన్, సాయి,విశ్వనాథ్,నితిన్, బన్నీ, నిఖిల్,కనకం అన్ని, సాయి,జయంత్,ఎండి అసద్, ఇంతియాజ్,సిహెచ్ మహేష్,సిహెచ్ ప్రేమ్ కుమార్,రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరగాలి

### విద్యార్థులను ఇబ్బంది పెట్టే ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు
### విశ్రాంత ఉపాధ్యాయులు తమ సహకారాన్ని అందించాలి - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



ప్రజా కలం జులై 9 (గద్వాల ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలని, అక్కడ అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో గతేడాది, ప్రస్తుతం విద్యార్థుల ఎన్రోల్మెంట్ ఆఫ్లైన్, ఆన్లైన్ నివేదికలను అందజేయాల్సిందిగా ఆదేశించారు. ఎన్రోల్మెంట్ పెంచే టాప్ ముగ్గురు డిఈఓలకు ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో పతకాలను, ఎంఈఓలకు జిల్లా స్థాయిలో ప్రోత్సాహకాలు అందజేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు వస్తున్న విద్యార్థులకు ప్రైవేటు యాజమాన్యాలు బోనఫైడ్, టీసీలు ఇవ్వకుండా ఇబ్బంది పెడితే సహించేది లేదని తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అపార్ నమోదు పెరగాలని, ప్రీమెట్రిక్ ఉపకార వేతనాలకు రెన్యువల్, కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు సహకరించాలన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో అంగన్వాడి కేంద్రాల చిన్నారులు పెద్ద సంఖ్యలో చేరేలా కృషి చేయాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం రుచికరంగా వండించాలని ఆదేశించారు. ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యాబోధన చేసేందుకు విశ్రాంత ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు రావచ్చుని, ఈ ఏడాది విద్యార్థుల ప్రవేశాలు పెరిగిన పాఠశాలలకు విద్యా వాలంటీర్లను నియమిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, డీఈవో విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, సెక్టోరియల్ అధికారులు, ఎంఈఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు--ఓపీఎస్ అమలుకు ఈ నెల 11 నుంచి జనజాగరణ యాత్ర

గజ్వేల్:09 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో జనజాగరణ యాత్ర నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లికార్జున్ తెలిపారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో వరంగల్ పాదయాత్రలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఓపీఎస్ అమలుపై హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి రాష్ట్రంలోని సుమారు మూడు లక్షల మంది ఉద్యోగుల జీవితాల్లో భరోసా కల్పించాలని కోరారు.ఓపీఎస్ అమలు కోసం ఈ నెల 11న భద్రాచలం నుంచి ప్రారంభమయ్యే జనజాగరణ యాత్ర రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కొనసాగి, జూలై 31న యాదాద్రి భువనగిరి జిల్లాలో ముగుస్తుందని మల్లికార్జున్ తెలిపారు. ఈ యాత్ర ద్వారా ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలనే డిమాండ్‌ను ప్రజల్లోకి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు.



## టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యుడిగా సయ్యద్ మాజీద్ అలీ...

పటాన్ చేరు జులై 9 (ప్రజా కలం) ప్రతినిధి

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా సయ్యద్ మాజీద్ అలీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంగారెడ్డిలో జరిగిన టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా మహాసభలో ఏకాగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి తెలిపారు. ఉపాధ్యక్షులుగా శ్రీనాథ్, ప్రధాన కార్యదర్శులుగా రూమండ్ల అనిల్, బసవేశ్వర్, జాయింట్ సెక్రటరీగా భూపాల్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి లను నూతన కమిటీలో ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంగారెడ్డి జిల్లా మహాసభలో పటాన్‌చెరు ప్రాంతానికి చెందిన విలేకరులను కీలక పదవులకు ఎన్నికై ప్రత్యేక గుర్తింపు పొందారు. జిల్లా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తి గౌరవం కోసం సమిష్టిగా కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యుడిగా సయ్యద్ మజీద్ అలీ ఎంపిక కావడం పట్ల పలువురు జర్నలిస్టులు శుభకాంక్షలు తెలిపారు. మాజీద్ అలీ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా జనరల్ సెక్రెటరీ రూమండ్ల అనిల్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనాథ్, జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.



## వేస్ట్ టు కంపోస్ట్ విండ్రో విధానంపై అవగాహన కార్యక్రమం

### తడి వ్యర్థాలతో సేంద్రీయ ఎరువు తయారీపై అధికారులకు శిక్షణ

గజ్వేల్:09 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

పట్టణాల్లో పెరుగుతున్న ఘన వ్యర్థాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం "వేస్ట్ టు కంపోస్ట్ విండ్రో" (వ్యర్థాల నుంచి సేంద్రీయ ఎరువు తయారీ) విధానంపై ప్రత్యేక అవగాహన,శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీడీవో హేమలత పర్యవేక్షణలో జరిగిన ఈ




కార్యక్రమంలో తడి చెత్తను శాస్త్రీయ పద్ధతిలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన కంపోస్ట్ ఎరువుగా మార్చే విధానాన్ని అధికారులకు, శానిటేషన్ సిబ్బందికి ప్రాక్టికల్‌గా వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన,మున్సిపల్ కమిషనర్ పి.గణేష్ రెడ్డి మాట్లాడుతూ, పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో ఆధునిక వ్యర్థాల నిర్వహణ పద్ధతులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. చెత్తను శాస్త్రీయంగా రీసైక్లింగ్ చేసి సేంద్రీయ ఎరువుగా మార్చడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యర్థాల నిర్వహణ సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ప్రాంతీయ స్థాయిలో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమానికి గజ్వేల్--ప్రజ్ఞాపూర్‌తో పాటు సిద్దిపేట,దుబ్బాక, చేర్యాల,హుస్నాబాద్,అలియాబాద్, మూడిచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీల కమిషనర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు,శానిటేషన్ విభాగం క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.విండ్రో పద్ధతిలో కంపోస్ట్ తయారీ సమయంలో పాటించాల్సిన గాలి ప్రసరణ,తేమ శాతం నిర్వహణ,నాణ్యత నియంత్రణ వంటి సాంకేతిక అంశాలపై నిపుణులు వివరించగా, అధికారులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.పట్టణాల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న శానిటేషన్ సిబ్బంది సేవలను ఈ సందర్భంగా అధికారులు అభినందించారు. కార్యక్రమం అనంతరం విండ్రో పద్ధతిలో కంపోస్ట్ తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు.

# మహేశ్వరంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఏబీవీపీ**

**-ఎబీవీపీ నగర కార్యదర్శి నునవత్ రాజేష్ ,**

మహేశ్వరం , జులై 09,(ప్రజా కలం)

మహేశ్వరం మండలంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి నునావత్ రాజేష్ మాట్లాడుతూ, 1949 జూలై 9న స్థాపించబడిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా




విద్యార్థుల హక్కుల పరిరక్షణ, జాతీయ చైతన్యం, సామాజిక సేవ, విద్యా సంస్కరణల కోసం నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. "నేషనల్ ఫస్ట్ , సెల??ఫ్లేస్ క్యారెక్టర్ , కనౌలెడ్జి , యూనిటీ " అనే నాలుగు మూల సూత్రాలతో ఎబీవీపీ విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యా నాణ్యత పెంపు, సామాజిక బాధ్యత, సేవా కార్యక్రమాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి అనేక రంగాల్లో ఎబీవీపీ సాధించిన విజయాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎబీవీపీ నగర కార్యదర్శి నునవత్ రాజేష్ , గ్రేటర్ హైద్రీబాద్ జాయింట్ సెక్రటరీ రాఘవేంద్ర పౌరవ స్టేట్ నాయకుడు ఎం . దేవేందర్ గారు సయ్యాద్,సాయికార్తిక్, రాహుల్, అభిలాష్, రోహిత్ , ప్రణీత్ కార్యకర్తలు, విద్యార్థులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొని ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పటాన్‌చేరు జర్నలిస్టులకు జిల్లా బాధ్యతలు..

**-టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా కమిటీ ఏకగ్రీవం..**

**-పటాన్‌చేరు జర్నలిస్టులకు కీలక పదవులు..**




పటాన్‌చేరు, జులై 9 (ప్రజా కలం)ప్రతినిధి

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ) సంగారెడ్డి జిల్లా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి సంగారెడ్డిలో నిర్వహించిన మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనిల్ కుమార్ ఉపాధ్యక్షుడిగా శ్రీనాథ్, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా చెన్న బసవేశ్వర్, ఎలక్ట్రానిక్ మీడియా సంయుక్త కార్యదర్శిగా భూపాల్ రెడ్డి ఎన్నికయ్యారు. మహాసభకు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పటాన్‌చేరు నియోజకవర్గానికి చెందిన చెన్న బసవేశ్వర్, భూపాల్ రెడ్డిలకు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గంలో కీలక బాధ్యతలు దక్కడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా సంఘ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, సంఘ బలోపేతం కోసం నిబద్ధతతో పనిచేస్తూ అందరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.



# అమీన్‌పూర్‌లో కమిషనర్ ఆకస్మిక తనిఖీ..

**-అమీన్‌పూర్‌లో అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ తనిఖీ..**

పటాన్‌చేరు, జులై 9 (ప్రజా కలం) ప్రతినిధి

అమీన్‌పూర్ సర్కిల్-47 పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు,



రహదారులు, పారిశుద్ధ్యం, ప్రజా సౌకర్యాలపై శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ డిప్యూటీ కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులు, సహాయ మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆర్‌సి పురం మాంస మార్కెట్‌లో పారిశుద్ధ్యం, మురుగునీటి నిర్వహణ, ప్రజారోగ్య ప్రమాణాలను సమీక్షించి శుభ్రత, వ్యర్థాల తొలగింపుపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదర్శ రహదారి, ఎన్‌ఎస్‌ఎల్ రహదారి పనుల పురోగతిని పరిశీలించి పెండింగ్ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సూచించారు. దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు, గుంతల పూడ్చివేత, ప్రజా ఫిర్యాదుల సత్వర పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అలాగే జేసీబీలు, ట్రాక్టర్లు, మురుగు శుద్ధి యంత్రాల నిర్వహణను మెరుగుపర్చాలని సూచించారు..

# జీవో నెం.6 ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

**- పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26,000/- పెంచాలి**

**- పెరిగిన వేతనాలు జూన్ 1 నుండి అమలు చేయాలి - సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిమేల మానిక్**

సంగారెడ్డి ప్రతినిధి జులై 09(ప్రజా కలం):

జీవో నెం. 6 ప్రకారం కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రూ. 26,000/- పెంచాలని సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ కన్వీనర్ అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. పటాన్చెరు మండలం పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోకాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై వేసిన కరపత్రం ను విడుదల చేశారు.. ఈ సందర్భంగా అతిమేల మానిక్ మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, కార్మికుల పోరాటాలతో తలొగ్గిన ప్రభుత్వాలు కనీస వేతనాలు పెంచక తప్పలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026 మే 30న తేదీన కార్మికుల కనీస వేతనాలను సవరిస్తూ జీవో ఎంఎస్ నెం.6 ను విడుదల చేసిందని అన్నారు. జూన్ 1వ తేదీ నుండే కనీస వేతనాలను అమలు చేయాలని ఈ జీవోలో పేర్కొన్నారు.. కనీస వేతనాలు పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా శాస్త్రీయంగా పెంచలేదని అన్నారు.. పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు, డాక్టర్ అక్రాయిడ్ ఫార్ములా, సుప్రీంకోర్టు తీర్పులు 1948 వేతనాల చట్టం పరిగణంలోకి తీసుకుంటే రూ.32,000/-ఉండాలని అన్నారు. కానీ కంటి తుడుపు చర్యగా ప్రభుత్వం కనీస వేతనాలను సవరించిందని అన్నారు. జోన్ల వ్యవస్థ తో కార్మికులకు నష్టం అని అన్నారు. విడిఏ పాయింట్స్ రూ.12/-ఉండాలని డిమాండ్ చేశారు. పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో కనీస వేతనాలు, ఈఎస్ఐ పిఎఫ్ ఇయల్స్ బోనస్ గ్రాట్యుటీ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయకుండా శ్రమదోపిడికి పరిశ్రమల యాజమాన్యాలు పాల్పడుతున్నాయని అన్నారు. 12 గంటల డ్యూటీ చేయిస్తూ ఓటి డబుల్ చెల్లించడం లేదని అన్నారు. వీక్లీ ఆఫ్, నేషనల్, ఫెస్టివల్ హాలిడేస్ డ్యూటీ చేస్తే ఓటి డబుల్ కట్టివ్వాలి ఇవ్వకుండా కార్మికులకు మోసం చేస్తున్నారని అన్నారు. ప్రమాదాలు జరిగితే పట్టించుకునే నాధుడే లేదని అన్నారు. కాంట్రాక్టర్ల మీద యాజమాన్యాలు యాజమాన్యాల మీద కాంట్రాక్టర్లు బొంకుతూ కార్మికులను మోసం చేస్తున్నారని అన్నారు. పే స్లిప్పులు గుర్తింపు కార్డులు క్యాంటీన్ ట్రాన్స్పోర్ట్ యూనిఫామ్ షూ సౌకర్యాలు ఇవ్వకుండా యాజమాన్యాల కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న




అన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయించవలసిన కార్మిక శాఖ యాజమాన్యాల శాఖగా మారిందని అన్నారు. పరిశ్రమల్లో కనీస వేతనాలు చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పరిశ్రమల వద్ద ఆందోళన చేపడుతున్న హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాజు నాయకులు వెంకటేష్ గోపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# దొంగ ఓట్లు ప్రజాస్వామ్యానికి చేటు

**-సర్ ఎన్యూమరేషన్ ఫామ్ సరిగ్గా నింపండి**

**-నిజమైన ఓటు గల్లంతు కాకుండా బిఎల్బి చూడాలి**

**-మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

మహేశ్వరం, జులై 09,(ప్రజా కలం)

రాష్ట్రంలో గత నెల 25 నుంచి కొనసాగుతున్న సర్ ప్రక్రియ ఈనెల 24వరకు కొనసాగుతుందని మరోసారి గుర్తు చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.



ఈ సందర్భంగా కె ఎల్ ఆర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి వజ్రయుదామే ఓటు హక్కు అన్నారు. దొంగ ఓట్ల వల్ల అసెంబ్లీ, పార్లమెంట్ వ్యవస్థ దెబ్బతిని... ప్రజాస్వామ్యం కూని అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొంత మంది నేతలు దొంగ ఓట్లకు తెరతీశారని అన్నారు. వాటన్నింటినీ ఏరిపారేసే ప్రక్రియే సర్ అని కె ఎల్ ఆర్ అన్నారు. అందువల్ల కాంగ్రెస్ నేతలు బి ఎల్ ఏ లు అప్రమత్తంగా ఉండి అక్రమ ఓట్లను తొలగించేలా బి ఎల్ ఓ లకు సహకరించాలని లక్ష్మారెడ్డి కోరారు. ఇంటింటికి తిరిగి బి ఎల్ ఓ లు ఎన్యూమరేష్ ఫామ్స్ ఇవ్వటమే కాకుండా ఎలా నింపాలో కూడా సహకరిస్తారని... ఒక ఫోటోను సిద్ధం చేసుకోవాలని కిచ్చెన్న సూచించారు. నిజమైన ఓట్లు గల్లంతు కాకుండా ఓటర్లకు అవగాహన కల్పించాలని లక్ష్మారెడ్డి కిచ్చెన్న కోరారు.



# ఆరేపల్లి పాఠశాలలో సేవా కార్యక్రమం.

**- విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ.**

దుబ్బాక ప్రజాకలం జూలై 09. ధనాక్రాప్ సైన్సెస్ సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస అన్నారు. గురువారం రాయపోల్ మండలం ఆరేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ధనాక్రాప్ సైన్సెస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రాయపోల్ ఎస్ఐ కుంచం మానస, ఆరేపల్లి గ్రామ సర్పంచ్ దివ్యకృష్ణ, ధనాక్రాప్ సైన్సెస్ మేనేజింగ్ డైరెక్టర్ తేజస్ పబ్బతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలను పాఠశాలకు పంపించడమే కాకుండా వారి విద్య, వ్యక్తిత్వ వికాసంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిరోజూ కొంత సమయం పిల్లలతో గడుపుతూ మంచి అలవాట్లు, క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్ల వినియోగానికి పిల్లలు అతిగా అలవాటు పడకుండా పర్యవేక్షించాలని, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల అభివృద్ధికి ధనాక్రాప్ సైన్సెస్ సంస్థ అందిస్తున్న సహకారం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధనాక్రాప్ సైన్సెస్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, రీజినల్ మేనేజర్ తేజ, ఏఎస్ఎం చక్రపాణి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ వీరేష్, వార్డు సభ్యులు కనకయ్య, నర్సింలు, మంజుల, కళ్యాణి, కొమురయ్య, మమత, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్రంగూడ శ్రీ వినాయక నగర్ కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**వినాయక నగర్ కాలనీ సమస్యలను పరిశీలించిన ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి**



మహేశ్వరం, జులై 09,(ప్రజా కలం)

గుర్రంగూడ శ్రీ వినాయక నగర్ కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం గుర్రంగూడలోని శ్రీ వినాయక నగర్ కాలనీలో నెలకొన్న రహదారుల సమస్యలను కాలనీవాసులు ఏఐసీసీ - విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, అయన ఈరోజు కాలనీలో సందర్శించి సమస్యలను గురించి వెంటనే బడంగ్‌పేట్ సర్కిల్--16 ఏఈ హరీష్ కి ఫోన్ చేసి కాలనీకి రప్పించి స్థానికులతో కలిసి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలింపజేశారు.

కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులకు వివరించగా, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరలోనే మంజూరు తీసుకుని వీలైనంత త్వరగా రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఏఈ హరీష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సమస్యను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి గారి దృష్టికి, అలాగే మాజీ మేయర్ పారిజాత నరసింహ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి, పనులు త్వరితగతిన ప్రారంభమై పూర్తి అయ్యేలా తన వంతు కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు స్పందిస్తూ, అభివృద్ధి పనులు వేగవంతం చేయడమే తన బాధ్యతగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ శివ గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పూర్ణచందర్ రావు, నాగేశ్వరరావు, శ్రీనివాస్, భాను కిరణ్, రమణ రెడ్డి, రామ్మోహన్, మోహన చారి,తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం కార్మికుడికి అండగా మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్‌పర్సన్

గజ్వేల్:09 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో హరితహారం విభాగంలో గత ఐదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికుడు ఎల్లుండి జనార్ధన్ రెడ్డి విధి నిర్వహణలో



గాయపడడంతో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మబాయ్ నర్సింగ్‌రావు మానవతా దృక్పథంతో స్పందించారు. రెండు రోజుల క్రితం పాండవుల చెరువు సమీపంలో గేటు ఏర్పాటు చేసే పనిలో ఉండగా వెల్డింగ్ ఊడిపడి జనార్దన్ రెడ్డిపై పడింది. ఈ ప్రమాదంలో ఆయన వెన్నుపూస వద్ద తీవ్ర గాయమై చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మభాయ్ నర్సింగ్‌రావు గురువారం ఉదయం బాధితుడిని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రవాడ బాలకృష్ణతో పాటు మున్సిపల్ సిబ్బంది గణేష్ పాల్గొన్నారు.

## స్కూలు, ఆసుపత్రి పనులను పరిశీలించిన కలెక్టర్

మెట్ పల్లి : మెట్పల్లి పట్టణంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనం, ప్రభుత్వ వైద్యశాల పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించేందుకు ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని, పనుల్లో ఎలాంటి రాజీ వద్దని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు.

ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము, తహసీల్దార్, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కందుకూర్ నగరం లో ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### విద్యార్థి నాయకులు రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ సాయి చరణ్

కందుకూరు, జులై 09, (ప్రజా కలం)

78వ జాతీయ విద్యార్థుల దినోత్సవం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ రోజు కందుకూర్ నగర ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ సాయి చరణ్ మాట్లాడుతూ, 1949 జూలై 9న స్థాపించబడిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యా సంస్కరణలు, జాతీయ చైతన్యం మరియు సేవా కార్యక్రమాల్లో నిరంతరం ముందంజలో నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే కందరి శ్రీరామ్ గారు పాల్గొనారు వారు మాట్లాడుతూ విద్యార్థి శక్తి -- జాతి శక్తి" అనే సిద్ధాంతంతో వ్యక్తి నిర్మాణం ద్వారా జాతి పునర్నిర్మాణం లక్ష్యంగా ఏబీవీపీ పనిచేస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల హక్కుల పరిరక్షణ, నాణ్యమైన విద్య, సమాజ సేవ మరియు దేశాభివృద్ధి కోసం ఏబీవీపీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాను ప్రసాద్, వినయ్, జ్యోతి ప్రసాద్, మణికంఠ, ధరణి,విద్యార్థి నాయకులు, ఏబీవీపీ కార్యకర్తలు, విద్యార్థులు స్థానిక ప్రముఖులు పాల్గొని ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రత్యేక ఓటర్ సవరణ సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి -బీజేపీ రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి



మహేశ్వరం, జులై 09,(ప్రజా కలం)

భారత ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ఓటర్ సవరణ సర్ ప్రక్రియను దేశ సమగ్రత, అభివృద్ధి కోరుకునే దేశభక్తులందరూ సర్ ను వేగవంతం చేసి స్వాగతించాలని బీజేపీ రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగ ఓట్లు పాకిస్తాన్, బంగ్లాదేశ్ , అక్రమణ చొరబాటు దారుల ఓట్లు బర్మా రోహింగ్యాలను పారదోలుదాం అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రత్యేక ఓటర్ సవరణ సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కొత్తూరు ఎక్స్ రోడ్ వద్ద జరిగిన బైక్ ప్రమాదంలో యువకుడు మృతి

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కందుకూరు పోలీసులు

కందుకూరు, జులై 09,(ప్రజా కలం)



రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం పరిధిలోని కొత్తూరు ఎక్స్ రోడ్ వద్ద జరిగిన బైక్ ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు కందుకూరు పోలీసులు. తెలిపిన వివరాల ప్రకారం, రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, కొత్తూరు గ్రామానికి చెందిన కటం విష్ణు ప్రసాద్ (23), తండ్రి: కటం జంగయ్య, వృత్తి డ్రైవర్, నివాసం కొత్తూరు గ్రామం, కందుకూరు మండలం, రంగారెడ్డి జిల్లా, బుధవారం సాయంత్రం తన బంధువుల ఇంటికి వెళ్లేందుకు పల్సర్ ఎన్ఎస్-200 మోటార్‌సైకిల్ పై గుమ్మడవెల్లి గ్రామానికి బయలుదేరాడు. గురువారం తెల్లవారుజామున కొత్తూరు ఎక్స్ రోడ్ దాటి సాయి ప్రియా వెంచర్ రోడ్డుకు సమీపంలో బైక్‌పై నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన పడిపోయి, రాయికి తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గుర్తించారు. మృతుడి తండ్రి కటం జంగయ్య ఫిర్యాదు మేరకు కందుకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తిమ్మక్క చెరువుకు.. కొత్త అందం..

### - రూ.4.45 కోట్లతో తిమ్మక్క చెరువు ముస్తాబు..

పటాన్చెరు,జూలై 9 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్చెరు పట్టణానికి మరో అందమైన విహార కేంద్రంగా తిమ్మక్క చెరువు రూపుదిద్దుకుంటోంది. రూ. 4.45 కోట్లతో చేపట్టిన సుందరీకరణ పనులను గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించి, నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. భవిష్యత్తు తరాలకు పచ్చని పరిసరాలు,స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో చెరువులను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. తిమ్మక్క చెరువుకు హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ నుంచి రూ. 3.05 కోట్లు, ఏపీఆర్ సంస్థ సామాజిక బాధ్యత నిధుల ద్వారా రూ. 1.40 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు నడక మార్గం తుది దశలో ఉండగా,బతుకమ్మ ఘాట్, బహిరంగ వ్యాయామశాల, చిన్నారుల ఆటస్థలం, హరితవనం,విశ్రాంతి బెంచీలు తదితర సౌకర్యాలు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రూ. 30 లక్షలతో రక్షణ కంచె నిర్మాణం పూర్తయిందన్నారు. పనులు పూర్తయిన తర్వాత తిమ్మక్క, సాకి చెరువులు పటాన్చెరు పట్టణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, విజయ్ కుమార్, రామారావు, కృష్ణారెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, వెంకటేష్, రాజు, ధనరాజ్ గౌడ్, బోజయ్య, షకీల్, పట్టణ ప్రముఖులు, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు..









# విపత్తుల వేళ ఎస్డీఆర్ఎఫ్ సేవలు కీలకం

### - అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి. - కలెక్టర్ గరిమ అగ్రవాల్.

రాజన్న సిరిసిల్ల, జూలై 09 (ప్రజా కలంప్రతినిధి ): విపత్తులు, వరదల సమయంలో స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్డీఆర్ఎఫ్) సేవలు అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. ఎప్పుడైనా అత్యవసర సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్‌లో ఉన్న 17వ బెటాలియన్‌లో గురువారం ఎస్డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో విపత్తులు, వరదల సమయంలో వినియోగించే యంత్రాలు, రక్షణ పరికరాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్య అతిథులుగా హాజరై పరికరాలను పరిశీలించారు. బాధితులను గుర్తించే కెమెరా, రిమోట్ కంట్రోల్ లైఫ్‌బోయ్, లైట్ మాస్ట్, రోటరీ కట్టింగ్ మెషీన్, లిఫ్టింగ్ బ్యాగ్, పీవీసీ రక్షణ దుస్తులు, హైడ్రాలిక్ స్ప్రెడర్ కట్టర్ తదితర పరికరాల పనితీరును అధికారులు వివరించారు. గత ఏడాది వరదల సమయంలో కామారెడ్డి, వరంగల్ తదితర జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ అందించిన సేవలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎగువ మానేరు, మధ్య మానేరు, అన్నపూర్ణ, మల్కపేట రిజర్వాయర్లు ఉన్నందున వర్షాకాలంతో పాటు సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వరదల ముప్పు ఉండే అవకాశం ఉందన్నారు. శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వినియోగించాల్సి ఉంటుందని చెప్పారు. విపత్తుల సమయంలో ప్రతి నిమిషం కీలకమని, రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, ఎన్డీఆర్ఎఫ్ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు. గత ఏడాది వరదల సమయంలో ఉత్తమ సేవలు అందించిన ఎన్డీఆర్ఎఫ్ బృందం, అధికారులను అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ వర్షాకాలంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని సూచించారు. గతంలో వరదలతో ప్రభావితమైన ప్రాంతాలను ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. విపత్తుల సమయంలో ఉపయోగించే పరికరాలతో తరచూ మాక్‌డ్రిల్‌లు నిర్వహించాలని, అవసరమైన యంత్రాలు, పరికరాలను ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కమాండెంట్ పి.జె.పి.సి. ఛటర్జీ, అడిషనల్ కమాండెంట్ ఎం.ఐ. సురేష్, అసిస్టెంట్ కమాండెంట్ సురేష్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఎస్డీఆర్ఎఫ్ ఆర్ఐ బండి శ్రీనివాస్, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీపై సీపీఎం ధర్నా..

### -ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి: సీపీఎం హెచ్చరిక..

పటాన్‌చేరు, జులై 9 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చేరు నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఇస్నాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి,రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం. నర్సింలు, జిల్లా కమిటీ సభ్యుడు బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామాల పేరుతో గత రెండేళ్లుగా ఉపాధి హామీ పనులు నిలిచిపోవడంతో వందలాది మంది కూలీలు ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. లక్డారం,పెద్దకంజర్ల, చిన్నకంజర్ల, బచ్చుగూడెం గ్రామాలతో పాటు జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో వెంటనే పనులు ప్రారంభించాలని, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించి, కూలీలకు ఇబ్బందులు కలిగిస్తున్న కొత్త విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ. పోచయ్య, షేక్ జబీన్, జ్యోతి, మానెమ్మ, బూదమ్మ, గొల్ల మంజుల, ఫైమీద, సంగమ్మ, ఆంజనేయులు తదితర గ్రామ కూలీలు పాల్గొన్నారు..



# మెగా ఆయిల్ పామ్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలి

### పంటల మార్పిడిపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ కె.హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:

09 జూలై ( ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లాలో వ్యవసాయ శాఖ చేపడుతున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి,ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జూమ్ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అదనపు వ్యవసాయ అధికారులు (ఏడీఏలు),వ్యవసాయ అధికారులు (ఏఓలు),వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు)తో ఆమె సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శుక్రవారం జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్‌ను విజయవంతం చేయాలని సూచించారు.ఇప్పటికే గుర్తించిన వ్యవసాయ క్షేత్రాల్లో అధికారులంతా ప్రత్యక్షంగా పాల్గొని ఆయిల్ పామ్ మొక్కల నాటడాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున నీటి లభ్యత ఉన్న రైతులు మాత్రమే వరి సాగు చేయాలని సూచించారు.ప్రభుత్వం సిఫారసు చేసిన ఏడు రకాల సన్న రకం వరి వంగడాలను మాత్రమే సాగు చేయాలని తెలిపారు. నీటి వనరులు లేని ప్రాంతాల్లో రైతులను పత్తి,మొక్కజొన్న,కందులు,శనగలు, పెసర్లు,బొబ్బర్లు,మినుములు, సజ్జలు తదితర ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించాలని అధికారులకు సూచించారు.ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులతో కలిసి రైతు అవగాహన సమావేశాలు నిర్వహించి,శాస్త్రీయ పద్ధతిలో పంటల మార్పిడిపై రైతులను చైతన్యపరచాలని ఆదేశించారు.అలాగే విత్తనాల లభ్యతపై రైతులకు పూర్తి సమాచారం అందించాలని





చెప్పారు.జిల్లాలో యూరియా కొరత లేదని,రైతులకు అవసరమైన మేరకు ఎకరానికి రెండు బస్తాల చొప్పున యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.యూరియా అక్రమ విక్రయాలు లేదా నిల్వలు జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని,ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అలాగే ఫార్మర్ రిజిస్ట్రీ నమోదులో ఆలస్యం జరుగుతోందని పేర్కొంటూ, అవసరమైతే ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా పనిచేసి వచ్చే మూడు రోజుల్లో నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని ఏఈఓలను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, భాస్కర్‌తో పాటు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తెలంగాణ.

### 'ప్రీమియర్ ఎనర్జీస్' మెగా సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు.

### పాల్గొన్న టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.

సంగారెడ్డి ప్రతినిధి జులై 09( ప్రజా కలం):

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సీతారాంపూర్‌లో ప్రతిష్టాత్మక సోలార్ మాడ్యూల్స్ తయారీ సంస్థ 'ప్రీమియర్ ఎనర్జీస్' నూతనంగా ఏర్పాటు చేసిన 5.6 గిగావాట్ల మెగా ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి సీఎం గురువారం ప్లాంట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రికార్డు స్థాయిలో కేవలం 12 నెలల వ్యవధిలోనే ఈ గ్రీన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఈ ప్లాంట్ ద్వారా స్థానిక యువతకు సుమారు 2,500 నుండి 3,000 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన వెల్లడించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 2,100 చదరపు కిలోమీటర్ల పరిధిని కాలుష్య రహిత 'కోర్ అర్బన్ జోన్'గా





తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని సీఎం ప్రకటించారు. అనంతరం ప్లాంట్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి మరియు మంత్రులు.. ప్రీమియర్ ఎనర్జీస్ రూపొందించిన మొట్టమొదటి సోలార్ పవర్డ్ స్ట్రీట్ లైట్, ఎయిర్ క్లీనింగ్ సిస్టమ్ 'ఆక్సీట్రీ' తో పాటు కంపెనీ నూతన ఉత్పత్తులను పరిశీలించి, యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# “శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి” సేవలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 126 – జగద్గిరిగుట్ట డివిజన్ సంజయ్ పురి కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...భక్తి ఉన్న చోట పోచమ్మ తల్లి కరుణ ఎల్లప్పుడూ ఉంటుందని, అమ్మవారి కృపా కటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు.

ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ రేగూరి ప్రవీణ్ గుప్తా, అధ్యక్షుడు గుంటుక శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నైనొల్ల లక్ష్మణ్, కోశాధికారి పున్న వెంకటేష్ (కోల్గేట్), కోశాధికారి వడ్డల్పు రాము, ఆలయ నిర్వహణ కార్యదర్శి మాతూరి వాసు, పుల్లరి రాజు, బరిగె గణేష్, సలహా బృందం అధ్యక్షులు అరుణ్ రెడ్డి, ఎండి.షౌకత్ పాషా, మాజీ అధ్యక్షులు అప్పల శ్రీనివాసరావు, ముప్పాల వెంకటేశ్వరులు, వేముల టైలర్ రాములు కార్యనిర్వాహక కమిటీ సభ్యులు నెమూరి సాయికిరణ్, మాదాసు రాజు, కోపూరి కృపాకర్, అరవింద్, సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, గిరి, బస్వేశ్వర్, జయకృష్ణ, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లే:ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, అమ్మవారి కృప భక్తులందరిపై ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, బట్ట పాలకృష్ణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మదన్ గౌడ్, సదానందం గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణ గౌడ్, రాజు, వెంకన్న, నాయకులు కొండకల్ల శ్రీనివాస్, కోలా శ్రీకాంత్ ముదిరాజ్, షేక్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గ PACS నూతన పాలకమండలి నియామకం

## - రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కృతజ్ఞతలు

బొమ్మలరామారం, (ప్రజాకలం) జూలై 9

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (ప్యాక్స్) నూతన పాలక మండళ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రైతు సంక్షేమం, సహకార వ్యవస్థ బలోపేతం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ఈ నియామకాలు చేపట్టినట్లు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలోని వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నూతనంగా నియమితులైన చైర్మన్లు:

1,బొమ్మలరామారం మండలం -- సింగిర్తి మల్లేశం.
2,తుర్కపల్లి మండలం -- ధనావత్ శంకర్ నాయక్.
3,యాదగిరిగుట్ట మండలం -- చీర శ్రీశైలం.
4,రాజపేట మండలం -- నమిల మహేందర్.
5,ఆలేరు మండలం -- జనగాం ఉపేందర్ రెడ్డి.
6,ఆత్మకూరు మండలం -- యాస లక్ష్మారెడ్డి.
7,గుండాల మండలం -- అండెం సంజీవరెడ్డి.

నియమితులయ్యారు

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నియామకాలు చేపట్టిందన్నారు.

ఈ నియామకాలకు ఆమోదం తెలిపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి,సహకార శాఖ మంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే నూతనంగా నియమితులైన చైర్మన్లు, డైరెక్టర్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.రైతులకు ఎరువులు,విత్తనాలు,పంట రుణాలు,ఇతర సహకార సేవలను పారదర్శకంగా అందించి సహకార సంఘాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న ప్యాక్స్ చైర్మన్లు, డైరెక్టర్లందరికీ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారి పదవీకాలంలో రైతులకు విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Agri & Cooperation Department – Appointment of alternative Non-Official Person-In-Charge Committee to the PACS Ltd., Bommala Ramaram, Yadadri Bhuvanagiri District in place of existing PIC Committee U/s 32(7) (a) of the TCS Act 1964 for a period of (6) months or till the elections are conducted or till further orders of Government whichever is earlier-Orders-Issued.

AGRICULTURE AND COOPERATION (COOP.II) DEPARTMENT

G.O.Rt.No:-397 Dated:09.07.2026.
Read the following:

1. G.O. Rt. No.597, dated: 19.12.2025 of Agri & Coop (Coop.II) Dept.
2. Hon'ble High Court Orders dt.09.01.2026 in W.P No.263 of 2026.
3. G.O. Rt. No.199, dated: 27.04.2026 of Agri & Coop (Coop.II) Dept.
4. Hon'ble High Court Orders dt.29.04.2026 in W.P No.39992/2025 & batch cases.
5. From the Spl. Commissioner for Cooperation and Registrar of Cooperative Societies, Telangana Lr. Rc. No.8719/2018-PACS –V/3, dt:06.07.2026 .

***

ORDER:-

In the reference 4th read above the Hon'ble High Court held that "the cause in the present batch of Writ Petitions does not survive for adjudication any more in view of the issuance of the GO Rt No.199 dated.27.04.2026 withdrawing the impugned GO Rt No. 597 dated.19.12.2025. It is however observed that till a decision is taken by the Government on the subject issue the elected managing committee existing as on 14.02.2025 shall continue". Accordingly, the orders of the Hon'ble High Court have been complied with, by allowing the Managing Committee Members existing as on the said date are continuing to till date.

2. In the reference 5th read above, the Special Commissioner for Cooperation and Registrar of Cooperative Societies, Hyderabad, had reported that certain irregularities and administrative lapses are identified in the functioning of PACS Ltd., Bommala Ramaram, Yadadri Bhuvanagiri District viz: non-rectification of audit defects, over dues and non-recovery of loans, failure to prepare/publish list of defaulters and initiate recovery, unrecovered sundry debtors of which some of the important aspects are found to be effecting the core objectives of the cooperative credit movement.

3. Government after careful examination of the report submitted by the Special Commissioner for Cooperation and Registrar of Cooperative Societies, Hyderabad, has come to a conclusion that the core objectives of the cooperative credit movement cannot be achieved if the existing managing committee of the PACS Ltd., Bommala Ramaram, Yadadri Bhuvanagiri District is allowed to continue. Further the reorganization of PACSs is pending which is under consideration of the Government and conducting of elections to the PACSs is not possible at this juncture.

4. Therefore, the Government hereby appoint the alternative Non official PIC Committee to manage the affairs of the PACS Ltd., Bommala Ramaram, Yadadri Bhuvanagiri District in place of existing PIC Committee under section 32 (7) (a) of TCS Act, 1964 for a period of (6) months or till the elections are conducted or till further orders of the Government whichever is earlier with the following members:

Contd..

-2-

| Sl.No | Name | Designation |
|---|---|---|
| 1 | Sri Singirthi Mallesh | Chairperson |
| 2 | Sri Utla Narsimha | Person |
| 3 | Smt Siddenki Andalu | Person |
| 4 | Sri Deeravath Shankar Nayak | Person |
| 5 | Sri Bairagoni Srinivas Goud | Person |
| 6 | Sri Mote Gattaiah | Person |
| 7 | Sri Edulakanti Raji Reddy | Person |
| 8 | Sri Nachamaina Venkatesh | Person |
| 9 | Sri Golipalli Krishna Reddy | Person |
| 10 | Sri Enagandla Veeresham | Person |
| 11 | Sri Mannem Narsima Reddy | Person |
| 12 | Sri Survi Bixapathi Goud | Person |
| 13 | Smt Katta Bhavani | Person |

5. The Spl. Commissioner for Cooperation & Registrar of Cooperative Societies, Telangana, Hyderabad shall take further necessary action in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
K.SURENDRA MOHAN
APC & SECRETARY TO GOVERNMENT.

To
The Spl. Commissioner for Cooperation & Registrar of Coop. Societies, Telangana, Hyderabad.
Copy to:
The P.S. to Principal Secretary to C.M.
The O.S.D to Minister for Agriculture & Cooperation.
The P.S. to APC & Secretary to Government Agri & Coop. Dept.
Sf/Sc

//FORWARDED :: BY ORDER//
SECTION OFFICER




# మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్నుల పంపిణీ

## కమలానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సేవా కార్యక్రమం

మేడిపల్లి జూలై 9(ప్రజాకలం న్యూస్)

మేడిపల్లిలోని కమలానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం నోట్‌బుక్స్,పెన్నుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మేడిపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రాజోజు నరసింహాచారి అధ్యక్షత వహించారు. డిస్ట్రిక్ట్ 320ఖీ రీజియన్--6, జోనల్ చైర్‌పర్సన్ లయన్ వేముల నాదంగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజానికి ఆదర్శప్రాయులుగా ఎదగాలని ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ సమాజ సేవకు ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ లయన్ మేకల మల్లేశం,లయన్ లావణ్య,లయన్ సోమేశ్వర్,లయన్ సావిత్రి,లయన్ దుర్గ,లయన్ పల్లె బాలరాజు,కోశాధికారి లయన్ మహేందర్ రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాలనీవాసులు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రధాన కార్యదర్శి లయన్ మేకల మల్లేశం ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.భవిష్యత్తులో కూడా మేడిపల్లి లయన్స్ క్లబ్ తరఫున విద్య, వైద్యం,సేవా రంగాల్లో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.



# బోడుప్పల్ లో శ్రీ కన్యకా పరమేశ్వరి శివాలయ ముఖద్వార కడప పూజా కార్యక్రమం..

మేడిపల్లి జూలై 9(ప్రజాకలం న్యూస్)

బోడుప్పల్ వాసవి నగర్ లో శ్రీ కన్యకా పరమేశ్వరి శివాలయ స్థల దాత పొద్దుటూరి శోభా రాణి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్మించే ఆలయ నిర్మాణం అత్యంత వైభవంగా జరిగే కార్యక్రమంలో భాగంగా గురువారం ద్వార బంధం కడప పూజా కార్యక్రమం వేద పండితుల సారద్యంలో శోభా రాణి వెంకటేష్ గుప్తా కుటుంబ సభ్యులు. బోడుప్పల్ పుర ప్రముఖులు,వాసవి క్లబ్,వైశ్య కుటుంబ సభ్యులు,రా చెరువు పరిసర కాలనీల కుటుంబ సభ్యులు భక్తుల సమక్షంలో భక్తి శ్రద్ద లతో వైభవంగా కడప పూజ కార్యక్రమం నిర్వహించారు.ఆలయ నిర్మాణంలో సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలియ చేస్తూ దాతలు ఇంకా ముందుకు రావలసిందిగా విజ్ఞప్తి చేసారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై ఈనెల 13న కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా

## -టీడబ్ల్యూజేఎఫ్ పిలుపు

మల్కాజిగిరి,జూలై09((ప్రజా కలం ప్రతినిధి)

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా 13,వ తేదీన మేడ్చల్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మల్కాజిగిరి నియోజవర్గ కన్వీనర్ జే సుధాకర్ పిలుపు నిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలని అభిప్రాయపడ్డారు.ఈనెల 13న జిల్లా కలెక్టర్కు వినతిపత్రాలు అందజేసి నిరసనలు,15న రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా



నిర్వహించనున్నట్టు ప్రకటించారు.జర్నలిస్టుల హెల్త్‌కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు.హెల్త్ కార్డులు నిమ్స్ ఆస్పత్రి మినహా ఏ ఇతర కార్పొరేట్ ఆస్పత్రుల్లో పని చేయడం లేదని వ్యాఖ్యనించారు. వెంటనే జర్నలిస్టులందరికీ నూతన హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఇండ్ల స్థలాలపై నిర్ణయం తీసుకోకపోవడంతో కార్యాచరణ ముందుకు సాగడం లేదని తెలిపారు. ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు జర్నలిస్టులకు ఆశలు కల్పించి ఆ తర్వాత వారి ఆశలపై నీళ్లు చల్లుతోందని విమర్శించారు. అక్రిడిడేషన్ కార్డుల పంపిణీ ఆలస్యమవుతున్నదని, అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడిడేషన్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అక్రిడేషన్ కార్డులు ఆలస్యం కావడంతో బస్‌పాసులు రాక జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తేచేశారు. జర్నలిస్టులకు పెన్షన్ రూ. 10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్,కార్పొరేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు.దీనిపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రెస్‌క్లబ్ నూతన కమిటీకి డీఎస్పీ అభినందనలు

## - పత్రికా రంగం ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం..

## బాధ్యతాయుత జర్నలిజంతో ప్రజలకు సేవ చేయాలి. - డీఎస్పీ శ్రీనివాస్ లు




వేములవాడ, జూలై 09 ( ప్రజా కలంప్రతినిధి) :టీయూడబ్ల్యూజే హెచ్–143 వేములవాడ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం గురువారం రోజున రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఆధ్వర్యంలో వేములవాడ డీఎస్పీ శ్రీనివాస్ లు టౌన్ సీఐ వీరప్రసాద్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా డీఎస్పీ, సీఐలను శాలువాలతో సత్కరించి, శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం డీఎస్పీ కార్యాలయంలో ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని డీఎస్పీ శ్రీనివాస్ లు, టౌన్ సీఐ వీరప్రసాద్ శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీతో పాటు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతన కార్యవర్గం పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం నాలుగో స్థంభంగా కీలక బాధ్యతను నిర్వర్తిస్తోందన్నారు. ప్రజలకు వాస్తవాలను నిష్పాక్షికంగా, బాధ్యతాయుతంగా చేరవేయడంలో పాత్రికేయుల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పోలీసు శాఖ-- మీడియా పరస్పర సహకారం ఎంతో అవసరమని అన్నారు.వాస్తవాల ఆధారంగా వార్తలను ప్రచురించడం ద్వారా ప్రజల్లో మీడియాపై విశ్వాసం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు పాత్రికేయుల సంక్షేమం కోసం కూడా నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షిస్తూ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, జిల్లా క్రమశిక్షణ కమిటీ మెంబర్ సయ్యద్ రసూల్, ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు కొత్వాల్ శ్రీనివాస్, జితేందర్ రావు, ఉపాధ్యక్షులు సిహెచ్ దేవరాజ్, విష్ణు, కోశాధికారి పంపరి నాగరాజు, ఫాహద్, జింక శ్రీధర్,కమటాల విజయ్, దెబ్బేటి ప్రవీణ్, శ్రీరామోజు వేణు, సంటి రాజేందర్, షబ్బీర్ గంగాధర్, పండుగ స్వామి, నవీన్, ఆసీఫ్, లక్ష్మీనారాయణ,రాము పాల్గొన్నారు.

# శాతంరాయి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి

## -శంషాబాద్ శాతంరాయి వద్ద బొలెరో బీభత్సం- బస్‌స్టాప్‌లో ఇద్దరు మహిళల దుర్మరణం

శంషాబాద్, జులై 09,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా రాజాధిరానగర్ నియోజకవర్గం శంషాబాద్ సమీపంలోని శాతంరాయి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం లో ఇద్దరు మహిళల దుర్మరణం చెందారు.బస్‌స్టాప్‌లో బస్సు కోసం వేచి ఉన్న ఇద్దరు మహిళలపై మిర్చి లోడ్‌తో వెళ్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి దూసుకెళ్లడంతో వారు అక్కడికక్కడే మృతిచెందారు.ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం..

ముందుగా వెళ్తున్న వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో బొలెరో ఒక్కసారిగా స్కిడ్ అయి రహదారి పక్కన ఉన్న బస్‌స్టాప్‌లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో బస్‌స్టాప్‌లో నిలబడి ఉన్న ఇద్దరు మహిళలు వాహనం కింద నలిగిపోయారు.

ప్రమాదం అనంతరం ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న ఆర్జీఐఏ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టడంతో పాటు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.ప్రమాదానికి గల కారణాలు, మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





## హస్తం గూటికి కమలం యువ నేతలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 9 ప్రజా కలం : ఎల్లారెడ్డి బిజెపి యువ నాయకులు పీకే నరేష్, కుశలకంటి శంకర్ లు గురువారం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరు ఇరువురు గత కొన్ని సంవత్సరాలుగా బిజెపిలో క్రియాశీలకంగా పనిచేస్తూ ఎన్నో సమస్యలపై పోరాటాలు చేస్తూ,పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. వీరి పనితీరు పట్ల ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఆశ్చర్యాన్ని గురైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలాంటి బిజెపి యువ నాయకులు శంకర్, నరేష్ లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బిజెపికి షాక్ తగిలింది అని చెప్పవచ్చు. కాంగ్రెస్లో చేరిన వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలకు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై కాంగ్రెస్లో చేరామన్నారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా, ఆయా గ్రామాల సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాళ్ల రాంపూర్‌లో విషాదం

### :గుండెపోటుతో సర్పంచ్ బెజ్జరపు పావని ఆకస్మిక మృతి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 09:

ఏర్గట్ల మండల పరిధిలోని తాళ్ల రాంపూర్ గ్రామ సర్పంచ్ బెజ్జరపు పావని గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషాద ఘటనతో గ్రామంలో ఒకేసారి విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికుల కథనం ప్రకారం.. చిన్న వయసులోనే సర్పంచ్‌గా ఎన్నికైన పావని, గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందారు. నిత్యం అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, గ్రామ ప్రజలతో ఎంతో కలిసిమెలిసి ఉండే వ్యక్తిగా ఆమెకు మంచి గుర్తింపు ఉంది. ప్రజాసేవలో చురుగ్గా ఉంటూ, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న తరుణంలో ఆమె ఇలా ఆకస్మికంగా మృతి



చెందడాన్ని గ్రామస్థులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆమె మరణవార్త విన్న వెంటనే గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పావని భౌతికకాయాన్ని సందర్శించి పలువురు రాజకీయ నాయకులు, అధికారులు నివాళులర్పించారు. ఆమె కుటుంబానికి తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.

## దళిత్ పాంథర్ వార్షికోత్సవ నిమిత్తంగా "పాంథర్ టీం" ఏర్పాటు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 09:

1970వ దశకంలో ఇదే రోజున మహారాష్ట్రలో దళితులపై జరిగిన వివక్ష, దాడులు, అత్యాచారాలకు గట్టి జవాబు ఇవ్వడానికి పోరాట చిరుత పులులను



పుట్టించిన ఏకైక సంస్థ అది "దళిత్ పాంథర్". గురువారం సాయంత్రం ముంబైలోని చైత్యభూమి సాక్షిగా నూతన ఉత్సవంతో మరో "పాంథర్ టీం" నిర్మాణమైంది. పూలే పెరియార్ షాహు అంబేడ్కర్ల సైద్ధాంతిక పునాదిగా ఉంటుందని అన్నారు. ఇది పూర్తిగా సామాజిక సంస్థగా ఏర్పడిందని, ఇక మీదట మహారాష్ట్రలో సకల సమాజంలో పని చేస్తుందని ఈ సందర్భంగా అంబేడ్కరైట్ ప్రముఖులు ప్రకటించారు. ఇందులో అనేక యువత, కొత్త –పాత తరం కార్యకర్తలు ఏకమయ్యారు. మరి ముఖ్యంగా చైత్యభుమి వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ కు అభివాదం చేశారు. "పాంథర్ జిందా హై" (చిరుత పులులు బ్రతికి ఉన్నాయి) !, "బచ్చా బచ్చా భీం కా –పాంథర్ కా టీం కా" అనే నినాదాలతో చైత్యభుమి పరిసరం దద్దరిల్లింది.

## ఐడిపీఎల్‌లో విద్యార్థులతో జాతీయ విద్యార్థి దినోత్సవం: ఎబివిపి

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఆదీవూ) ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఐడిపిఎల్ చింతల్‌లో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఔూ జాతీయ కన్వీనర్ మరియు కూకట్‌పల్లి విభాగ్ కన్వీనర్ రేగోడ్ నాగేష్ మాట్లాడుతూ... నిరంతరం విద్యాపై వస్తున్న మార్పులకు అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరూ భవిష్యత్ తరాలు గుర్తు చేసే విధంగా చదువులో సంస్కారంలో ముందుండాలని సూచించారు. ఈకార్యక్రమంలో WOSY జాతీయ కన్వీనర్ మరియు కూకట్‌పల్లి విభాగ్ కన్వీనర్ రేగోడ్ నాగేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ మృత్యుంజయ్, మౌనిక, తరంగిణి, ఆశిష్, వివేక్‌తో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం అందరూ ఒకరికి ఒకరు జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.




## 'జ్ఞానం.. శీలం.. ఏకతా.. పరిషత్ ప్రత్యేకత'

### - ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనిల్ రెడ్డి
### - ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 9 ప్రజా కలం : జ్ఞానం శీలం ఏకత... అనే మూడు అంశాలతో ఏర్పాటైన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో ఆ విద్యార్థి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కళాశాల విద్యార్థులతో కలిసి ఏబీవీపీ పతాకాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనిల్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జూలై 9న ఆవిర్భవించిందన్నారు. దీనిని బాలరాజ్ మదోక్ అనే వ్యక్తి స్థాపించాడని, దీని ప్రధాన కార్యాలయం మహారాష్ట్రలోని ముంబైలో ఉందని తెలిపారు. ఏబీవీపీ అనేది విద్యార్థి సమస్యలతో పాటు జాతీయవాదం, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహిస్తూ సేవ చేస్తుందన్నారు. కరోనా వంటి విపత్కర సమయాల్లో సైతం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ఎన్నో రకాలుగా ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు. ఏబీవీపీ అనేది విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాడటంతో పాటు వారిలో దేశభక్తి, జాతీయభావాలను పెంపొందించడం కోసం పనిచేస్తుందన్నారు. భారత దేశంలోనే అతిపెద్ద ఏకైక విద్యార్థి సంఘం ఏబీవీపీ అని ఆయన అన్నారు. విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ వాటి పరిష్కారం దిశగా ముందడుగు వేస్తుందని, అందుకే విద్యార్థులలో ఏవిపికి ప్రత్యేక ఆదరణ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ ప్రతినిధులు శ్రీకాంత్, నవీన్, శ్రీకాంత్, హిందూ సంఘాల ప్రతినిధులు వినోద్ కుమార్, తులసీదాస్, సృజన్ గౌడ్, కళాశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## కమిషనర్ లాగిన్‌లోనే నెలల తరబడి ఫైళ్లు

### బిల్డింగ్ పర్మిషన్ల కోసం ఎదురుచూపులు!

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 09:

సొంతింటి కల సాకారం చేసుకోవాలనుకుంటున్న సామాన్యుడికి మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగడమే సరిపోతోంది. నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు సమర్పించినప్పటికీ, బిల్డింగ్ పర్మిషన్ల ఫైళ్లకు మాత్రం మోక్షం లభించడం లేదు. ఉన్నతాధికారుల లాగిన్‌లోనే నెలల తరబడి ఫైళ్లు




మూలనపడటంతో ఇళ్ల యజమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలుభవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న ఫైళ్లు క్షేత్రస్థాయి పరిశీలన ముగిసి, తుది అనుమతి కోసం కమిషనర్ లాగిన్‌కు చేరాయి. అయితే, అక్కడ 'సర్' పేరుతో నెలల తరబడి ప్రొసీడింగ్స్ పెండింగ్‌లోనే ఉండిపోవడంతో దరఖాస్తుదారులు రోజూ మున్సిపల్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. "అధికారులను అడిగితే రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదు" అని బాధితులు వాపోతున్నారు. ఆర్థికంగా భారమవుతున్న ఆలస్యంభవన నిర్మాణ అనుమతుల్లో జరుగుతున్న ఆలస్యం వల్ల ఇళ్ల యజమానులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోంది. ఓ పక్క బ్యాంకు లోన్లు మంజూరైనా పనులు ప్రారంభించలేక, మరోపక్క నిర్మాణ సామాగ్రి ధరలు పెరుగుతుండటంతో సామాన్యులు అల్లాడిపోతున్నారు. సకాలంలో అనుమతులు ఇవ్వాల్సిన ఆన్‌లైన్ వ్యవస్థ ఉన్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి దాపురించిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, పెండింగ్ ఫైళ్లను వెంటనే క్లియర్ చేసి తమకు మోక్షం ప్రసాదించాలని ఇళ్ల యజమానులు డిమాండ్ చేస్తున్నారు.

## ట్రామా బాధితుడికి మూత్ర నియంత్రణ పునరుద్ధరణ

### యశోద హాస్పిటల్స్ 32 ఏళ్ల ట్రామా పేషేంట్‌కి అడ్వాన్స్‌డ్ ఆర్టిఫిషియల్ యురేత్రల్ స్పింక్టర్ సర్జరీ ద్వారా మూత్ర విసర్జనపై నియంత్రణను విజయవంతంగా పునరుద్ధరించారు

**ఆంధ్రప్రదేశ్, అనంతపూర్ జూలై 9 (ప్రజాకలం) :**

యశోద హాస్పిటల్స్‌లోని యూరాలజీ విభాగం, గాయం కారణంగా స్పింక్టర్ దెబ్బతిని నిరంతరం మూత్రం లీక్ అయ్యే (యూరినరీ ఇన్‌కంటినెన్స్) సమస్యతో బాధపడుతున్న 32 ఏళ్ల పేషేంట్‌కి అడ్వాన్స్‌డ్ ఆర్టిఫిషియల్ యురేత్రల్ స్పింక్టర్ (AUS) ఇంప్లాంటేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపురం జిల్లాకు చెందిన పేషేంట్, ప్రమాదం కారణంగా స్పింక్టర్ దెబ్బతినడంతో తీవ్రమైన మూత్రం లీకేజీ మరియు మూత్రాశయంపై నియంత్రణ కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్య అతని దినచర్యను, ఆత్మవిశ్వాసాన్ని మరియు మొత్తం జీవన ప్రమాణాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. నిపుణులైన యూరాలజీ బృందం సమగ్రంగా పరీక్షించిన తర్వాత, ఈ పేషేంట్‌కి జనరల్ అనస్థీషియా కింద ఆర్టిఫిషియల్ యురేత్రల్ స్పింక్టర్ ప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సను చేశారు. అత్యంత ప్రత్యేకమైన ఈ శస్త్రచికిత్సను సీనియర్ కన్సల్టెంట్ యూరాలజీ ఴ రోబోటిక్ సర్జరీ మరియు క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డి ఎన్ నేతృత్వంలో, డాక్టర్ ఉపేంద్ర చౌదరి పి, డాక్టర్ గుత్తికొండ వరుణ్ మరియు డాక్టర్ డి వసంత్ ల బృందం విజయవంతంగా నిర్వహించింది. ఈ ప్రక్రియలో మూత్ర విసర్జన నియంత్రణను పునరుద్ధరించడానికి, మూత్రనాళం (యురేత్రా) చుట్టూ అధునాతన VICTO ఆర్టిఫిషియల్ స్పింక్టర్ సిస్టమ్‌'ను అత్యంత జాగ్రత్తగా అమర్చారు. శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. ఆసుపత్రిలో ఉన్న సమయంలో పేషేంట్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేగంగా కోలుకున్నారు. శస్త్రచికిత్స తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, తదుపరి ఫాలో–అప్ కన్సల్టేషన్లను షెడ్యూల్ చేసి నిలకడైన ఆరోగ్య స్థితిలో పేషేంట్‌ని డిశ్చార్జ్ చేశారు. ఈ చికిత్సా ప్రక్రియ గురించి హైదరాబాద్, హైటెక్ సిటీ , యశోద హాస్పిటల్స్ యూరాలజీ ఴ రోబోటిక్ సర్జరీ సీనియర్ కన్సల్టెంట్ మరియు క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డి ఎన్ మాట్లాడుతూ, "గాయం కారణంగా స్పింక్టర్ దెబ్బతిని మూత్రం లీక్ అయ్యే సమస్య, పేషేంట్లను ముఖ్యంగా యువకులను శారీరకంగా, మానసికంగా మరియు సామాజికంగా తీవ్ర ఆవేదనకు గురిచేస్తుంది. ఇలాంటి సందర్భాల్లో తీవ్రమైన యూరినరీ ఇన్‌కంటినెన్స్‌కు 'ఆర్టిఫిషియల్ యురేత్రల్ స్పింక్టర్' ఇంప్లాంటేషన్‌ను అత్యుత్తమ చికిత్సగా పరిగణిస్తారు. అధునాతన శస్త్రచికిత్సా నైపుణ్యం మరియు కచ్చితమైన పద్ధతులతో, పేషేంట్లు తమ నియంత్రణను, ఆత్మవిశ్వాసాన్ని తిరిగి పొందడంతో పాటు వారి జీవన ప్రమాణాన్ని గణనీయంగా మెరుగుపరచడంలో మేము సహాయపడగలము" అని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో నమోదైన VICTO ఆర్టిఫిషియల్ స్పింక్టర్ సిస్టమ్‌ను ఉపయోగించిన మొదటి కేసు ఇదే. ఈ పరికరం గతంలో అందుబాటులో ఉన్న కృత్రిమ యూరినరీ స్పింక్టర్ సిస్టమ్‌లకు తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. అంతేకాకుండా పరికరానికి సంబంధించిన దుష్ప్రభావాల




ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. దీనిని విజయవంతంగా అమర్చడం అనేది యూరినరీ ఇన్‌కంటినెన్స్ నిర్వహణలో ఒక ముఖ్యమైన పురోగతి. ఇది పేషేంట్లకు తక్కువ ఖర్చులో మరియు సురక్షితమైన చికిత్సా ఎంపికను అందిస్తుంది. ఆర్టిఫిషియల్ యురేత్రల్ స్పింక్టర్ ఇంప్లాంటేషన్ అనేది ప్రమాదం, శస్త్రచికిత్స లేదా నరాల సంబంధిత సమస్యల తర్వాత స్పింక్టర్ పనిచేయకపోవడం వల్ల వచ్చే తీవ్రమైన యూరినరీ ఇన్‌కంటినెన్స్ ఉన్న పేషేంట్ల కోసం రూపొందించబడిన ఒక అధునాతన రీకన్‌స్ట్రక్టివ్ యూరలాజికల్ ప్రక్రియ. ఈ పరికరం ఆరోగ్యకరమైన యూరినరీ స్పింక్టర్ లాగానే పని చేస్తుంది, దీని ద్వారా పేషేంట్లు తమ మూత్రాశయంపై నియంత్రణను సమర్థవంతంగా తిరిగి పొందగలుగుతారు. యశోద హాస్పిటల్స్‌లోని యూరాలజీ విభాగం, మినిమల్లీ ఇన్వేసివ్, రోబోటిక్, రీకన్‌స్ట్రక్టివ్ మరియు అధునాతన ఎండోయూరాలజికల్ ప్రక్రియలలో ఉన్న నైపుణ్యంతో సంక్లిష్టమైన యూరలాజికల్ సమస్యలకు సమగ్ర సంరక్షణను అందిస్తుంది.

## పరిశ్రమల్లో కనీస వేతనాలు అమలు చేయాలి:అంజయ్య

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ జీడిమెట్ల ఇండస్ట్రియల్ క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను వెంటనే అమలు చేయాలని ఇండస్ట్రియల్ క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో కంపెనీ యజమానులకు మరియు కార్మికులకు కరపత్రాలు పంచారు. క్లస్టర్ సెక్రటరీ వనుల అంజయ్య మాట్లాడుతూ... ప్రతి కార్మికుడికి, కార్మికురాలికి కనీస వేతనం 26వేల రూపాయలు జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీడీఎ కరువు భత్యం ప్రతి పాయింట్ కు 12 రూపాయలుగా నిర్ణయించాలి, ప్రభుత్వం ప్రకటించిన మూడు జోన్ల విధానాన్ని రద్దు చేయాలని



జీవో నెంబర్ 6 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని పరిశ్రమల్లో ఎక్కువ జీతాలు ఇస్తుంటే వాటిని తగ్గించకుండా ఉన్న జీతం కంటే 10 శాతం జీతం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది ప్రభుత్వ ఆదేశామని మాట్లాడారు. దీనిని కచ్చితంగా అన్ని పరిశ్రమల్లో యాజమాన్యులు అమలు చేయాలని కోరారు. కంపెనీల్లో ఈఎస్ఐ, పిఎఫ్ చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతనాలు కల్పించకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్లపై లేబర్ అధికారులు చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

లేనిచో కార్మిక సంఘాలను కలుపుకొని కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు చేయడానికి సిఐటియు ముందు ఉంటుందని కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు గోపి, కరుణాకర్, బీరయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

## గ్రామీణ ప్రాంతాల్లో వైద్య, విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రూ.50 లక్షలతో శాఖ గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన

## కంగ్టి పీహెచ్‌సీని ఆకస్మికంగా పరిశీలించిన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహా





సంగారెడ్డి, ప్రతినిధి జూలై 9( ప్రజా కలం ): ప్రజలకు నాణ్యమైన, వైద్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గురువారం నారాయణఖేడ్ నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డితో కలిసి సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న శాఖ గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ యువత, విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఆధునిక వసతులతో గ్రంథాలయాలను అభివృద్ధి చేసి విద్యార్థులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

అనంతరం కంగ్టి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి ఆకస్మికంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని ఓపీ, ఐపీ విభాగాలు, ఔషధ నిల్వలు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు తదితర అంశాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ)ని అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం 6 పడకలతో కొనసాగుతున్న కంగ్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)గా అప్‌గ్రేడ్ చేయాలని మంత్రిని కోరారు. అలాగే నిజాంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24ఐ7 ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తిపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందిస్తూ, కంగ్టి పీహెచ్‌సీ అప్‌గ్రేడ్ ప్రతిపాదనను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే నిజాంపేట పీహెచ్‌సీని 24ఐ7 ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.

గ్రామీణ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు మరింత చేరువ కావాలంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయడం అత్యంత అవసరమని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ ఆసుపత్రులను మరింత పటిష్ఠం చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, గ్రంథాలయ సంస్థ అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హెల్త్ కార్డుల సమస్యను త్వరలో పరిష్కరిస్తాం.

## -రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.




సంగారెడ్డి ప్రతినిధి జులై 09( ప్రజా కలం): ప్రజాస్వామ్య వ్యవస్థకు జర్నలిజం నాలుగో స్తంభమని, వార్తల ప్రసారంలో వేగం ఎంత అవసరమో విశ్వసనీయత అంతకంటే ముఖ్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డిలోని టీఎన్‌జీవో భవన్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సంగారెడ్డి జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, సంగారెడ్డి వేదికగా జర్నలిస్టుల మహాసభ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిస్టులు ప్రజల గొంతుకగా, సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా బాధ్యతాయుత పాత్ర పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు. వేగవంతమైన సమాచార ప్రసారంతో పాటు వార్తలలో వాస్తవికత, విశ్వసనీయత, నైతిక విలువలు పాటించడం జర్నలిజం యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న హెల్త్ కార్డుల సమస్యను ప్రభుత్వం సమీక్షిస్తోందని, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకొని సమస్యను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. మీడియా ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంతో పాటు సమాజంలో చైతన్యం కల్పించే కీలక బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, జిల్లా అధ్యక్షులు బండారి యాదగిరి, ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, మాజీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్షులు, నాయకులు ఫైజల్, పానుగంటి కృష్ణ, అనిల్ కుమార్, ఆసిఫ్ , సిద్ధన్న పాటిల్, మునిపల్లి యాదగిరి, మున్సిపల్ చైర్పర్సన్ లు వనిత, అంజమ్మ, జిల్లా సీనియర్ జర్నలిస్టులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన బండారు యాదగిరి సంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే( ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడిగా బండారు యాదగిరి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్ లో గురువారం జిల్లా మహాసభను నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామనారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైసల్ అహ్మద్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సలీం ఇతర ముఖ్య నేతలు ఈ మహాసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బండారు యాదగిరి ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా రు మాండ్ల అనిల్, ఉపాధ్యక్షులుగా శ్రీనాథ్ మతీన్,ఆర్ సత్యనారాయణ రెడ్డి,కిషోర్ , మల్లేశం, కోశాధికారిగా అన్వర్, జాయింట్ సెక్రటరీలుగా ఉల్లిగడ్డల శివకుమార్ , శ్రీనివాసరెడ్డి ,డి సుమన్, వెంకటేష్ ,ఎంఏ రవూఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా విలాస్ విల్సన్ ,అంజయ్య ,ఉల్వాల రాజు, రఫీఎన్నికయ్యారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా సంగమేశ్వర్ ,హాసిల్, శివన్న జైన్,సత్తార్ ఖాన్ ,హబీబ్ ఉద్దీన్ ,ఆర్ విజయ రాజు, బాలయ్య, శ్రీనివాస్ ,సత్యం, ఇర్ఫాన్, ప్రభాకర్ వెంకటేశం, మాజిద్ అలీ, మహబూబ్ ఘోరీ, ముజాహిద్, అబ్దుల్ హై లను ఎన్నుకున్నారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షునిగా ఆసిఫ్, ఉపాధ్యక్షునిగా హెచ్ఎంటీవీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బసవేశ్వర్, కోశాధికారిగా శ్రీధర్ జైన్, జాయింట్ సెక్రటరీగా భూపాల్ రెడ్డి ఎన్నికయ్యారు. చిన్న , మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షుడిగా సిద్ధిక్ అహ్మద్, ప్రధాన కార్యదర్శిగా జవాన్ ఈశ్వర్, కోశాధికారిగా లక్ష్మణ్ , ఉపాధ్యక్షుడిగా నజీర్ ఎన్నికయ్యారు.

# పెళ్లి ఆపేందుకు యువతిపై అభ్యంతరకర పోస్టర్లు..

## -ప్రేమికుడితో పాటు స్నేహితుల అరెస్ట్ - పరువు నష్టం కలిగించే కుట్ర భగ్నం చేసిన పోలీసులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:09 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

ప్రేమించిన యువతికి మరో వ్యక్తితో వివాహం నిశ్చయమైందనే కారణంతో ఆమె పెళ్లిని అడ్డుకునేందుకు అభ్యంతరకర పోస్టర్లు ముద్రించి గ్రామాల్లో అతికించిన ఘటనలో ప్రధాన నిందితుడితో పాటు మరో ఐదుగురిని సిద్దిపేట త్రీటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. మహిళ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేలా పథకం ప్రకారం కుట్ర పన్ని ఈ చర్యలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలింది.సిద్దిపేట డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) రవీందర్ గురువారం వెల్లడించిన వివరాల ప్రకారం.. దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన దొడ్ల వెంకటేష్ (29) ఎన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన ఓ యువతిని కొంతకాలంగా ప్రేమిస్తున్నాడు. అయితే ఆమె కుటుంబ సభ్యులు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి గ్రామానికి చెందిన యువకుడితో వివాహం నిశ్చయించారు.ఈ విషయాన్ని జీర్ణించుకోలేని వెంకటేష్, యువతి వివాహం ఎలాగైనా ఆగిపోవాలనే ఉద్దేశంతో ఆమె పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేలా తన స్నేహితులతో కలిసి కుట్ర పన్నాడు. బాధిత యువతితో తనకు సంబంధం ఉన్నట్లు పేర్కొంటూ గ్రామస్థులు, అలాగే ఆమెను వివాహం చేసుకోబోయే యువకుడి కుటుంబ సభ్యుల్లో అపోహలు కలిగించే విధంగా అభ్యంతరకర పోస్టర్లను తయారు చేయించాడు.అనంతరం తన స్నేహితులు వన్నెల అశ్విత్ కుమార్ అలియాస్ బన్నీ, బండి భాను ప్రసాద్ అలియాస్ దినేష్, రేఖ, బురుజుకింది ఈశ్వర్, రాజబోయిన నవీన్ కుమార్‌ల సహకారంతో పోస్టర్లను ముద్రించి ఈ నెల 7వ తేదీ రాత్రి తంగళ్లపల్లి,ఎన్‌సాన్‌పల్లి గ్రామాల్లోని పలు బహిరంగ ప్రదేశాల్లో అతికించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సిద్దిపేట త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో నిందితుల ప్రమేయం బయటపడటంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు ఏసీపీ తెలిపారు.నిందితుల నుంచి నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్లు,కారు,పోస్టర్లను స్వాధీనం చేసుకున్నామని, కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.ఈ సందర్భంగా ఏసీపీ రవీందర్ మాట్లాడుతూ, మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలపై వేధింపులు, బెదిరింపులు, పరువు నష్టం కలిగించే చర్యలు, సైబర్ వేధింపులు లేదా ఇతర అవమానకర చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.




# టీపీటీ ఛార్జీలను మరోసారి కోర్టు,65-75 కోట్లు వసూలు చేస్తామన్న జన్యావుల రామకృష్ణ

కంటోన్మెంట్:జులై 9:ప్రజాకలం ప్రతినిధి



సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన టీపీటీ ఛార్జీలను మరోసారి కోర్టును ఆశ్రయిస్తామని బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జన్యావుల రామకృష్ణ స్పష్టం చేశారు. గురువారం మహేంద్రహిల్స్‌లోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, కంటోన్మెంట్ అభివృద్ధిని గత కేసీఆర్ ప్రభుత్వం, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని ధ్వజమెత్తారు. గతంలో కోర్టు ద్వారా దాదాపు రూ.100 కోట్లు వసూలు చేయగలిగామని, తాజాగా దాఖలు చేసిన కంటెంప్ట్ పిటిషన్‌పై కోర్టు సీరియస్ అయ్యిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాను స్వయంగా కోర్టుకు హాజరుకావాలని న్యాయస్థానం ఆదేశించడం ప్రత్యేకమని వెల్లడించారు.. ఈ కేసు ద్వారా కంటోన్మెంట్ బోర్డుకు రూ.65 నుండి 75 కోట్లు రానున్నాయని ఆశాభావం వ్యక్తం చేసిన ఆయన, గతంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవతో రూ.300 కోట్లు వచ్చాయని గుర్తు చేశారు. కంటోన్మెంట్ అభివృద్ధి కోసం తన కృషి నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.

# చోరీల ముఠాలను ఉక్కుపాదంతో అణచేస్తున్న వేములవాడ పోలీసులు

## - డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాలతో పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ ఆధ్వర్యంలో దూకుడు

## - మరో చోరీల ముఠా అరెస్ట్.. నలుగురు నిందితులు అదుపులో..చోరీ సొత్తు స్వాధీనం.

## - వరుస కేసుల ఛేదనతో నేరస్తుల్లో వణుకు.

వేములవాడ, జూలై 09 (ప్రజా కలం ప్రతినిధి) : వేములవాడ డిఎస్పి శ్రీనివాసులు ఆదేశాల మేరకు పట్టణ సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు.. దొంగతనాలు,అక్రమ ఇసుక రవాణా, గంజాయి అక్రమ రవాణా, హత్య కేసులు, సైబర్ నేరాలు తదితర ఘటనలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వరుసగా కేసులను ఛేదిస్తున్నారు. ఆధారాలను సేకరించడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, నిందితులను వేగంగా గుర్తించి అరెస్టు చేయడంతో ప్రజల్లో పోలీసులపై విశ్వాసం మరింత పెరుగుతోంది. నేరాలకు




పాల్పడే వారిపై రాజీ లేని వైఖరితో ముందుకెళ్తున్న వేములవాడ పోలీసులు, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల వరుసగా జరిగిన ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు గురువారం వెల్లడించారు.అరెస్టైన నిందితులు ఆడెపు రవి అలియాస్ చోరు రవి, గాజులవేణి అరుణ్ కుమార్ కృష్ణ,గాజుల హేమంత్ గా గుర్తించినట్లు తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి ఉన్న సమయాన్ని గమనించి చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి చోరీకి గురైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో భద్రతా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని, ఎక్కువ రోజుల పాటు ఇంటికి దూరంగా ఉండాల్సి వస్తే సమీప బంధువులు లేదా నమ్మకమైన పొరుగువారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు.ప్రజల సహకారం, పోలీసుల అప్రమత్తత కలిసొస్తే నేరాలను మరింత సమర్థవంతంగా నియంత్రించవచ్చని డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రస్తుతం వేములవాడ పోలీసులు నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో ప్రదర్శిస్తున్న చురుకుదనం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది....




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com